[illegible]

THE

# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES.

## OFFICIAL REPORT.

*Sixteenth day of the Fifth Session of the Andhra Pradesh Legislative Assembly*

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

*Friday, the 13th August* 1965

The House met at Half-past-Eight of the Clock.

[*Mr Speaker in the Chair*]

## ORAL ANSWERS TO QUESTIONS

### Renovation of Ahobilam Temple

401 -

* 160 (5287) Q —*Sri S Vemayya* (*Buchireddipalem*) —Will hon. the Chief Minister be pleased to refer to the answer given to Question No 756 (4148) on 30-11-1963 and state

(*a*) the amount of subscriptions collected so far towards the renovation of Ahobilam temple in Kurnool district; and

(*b*) whether any amount was spent in connection with the renovation of the temple, if so, the details thereof and the work turned out so far ?

*The Chief Minister* (*Sri K. Brahmananda Reddy*) —(*a*) Rs 8,84,598-93.

(*b*) The answer is in the negative

శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) —ఈసబ్స్క్రిప్షన్స్ ఎవరిచేత కలెక్టు చేయబడినవి ?

Sri K. Brahmananda Reddy —From the surplus of the temple funds in Andhra area and also from the public etc.

Sri P. Rajagopal Naidu (Tavanampalli) :— Which is the collecting agency ?

Mr. Speaker —There is the Renovation Committee ; on behalf of the Committee these funds are collected.

శ్రీ ఎ. వాసుదేవరావు (మహబూబ్‌నగర్) — స్టేటు లెవెల్‌లో రినోవేషన్ కమిటీ అంటూ ఏదైనా ఏర్పాటుచేసిందా? చేస్తే దాని విధులు ఏమిటి?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — స్టేటులెవెల్ కమిటీయే గవర్నమెంట్ ఎపాయింట్ చేసింది. అహోబిలం టెంపుల్—పుణ్యక్షేత్రం, ప్రసిద్ధికెక్కిన క్షేత్రము అనిచెప్పి-మళ్లీ రినోవేట్ చేయాలి అని అక్కడ రోడ్ వేయటం, సత్రాలుకట్టటం, గర్భాలయం వగైరా బాగుచేయటం- యీ కార్యక్రమం ఉన్నది.

శ్రీ పి. సుబ్బయ్య (ఎఱ్ఱగొండపాలెం) — 8 లక్షల చిల్లర కలెక్టు చేశారని, కాని ఏమీ ఖర్చుపెట్టలేదని అన్నారు. ఎప్పుడు ఖర్చుపెడతారు? చాలా జీర్ణమైనవి ఉన్నవి. ఇటీవలనే మన సంజీవరెడ్డిగారుపోయి అక్కడ కమిటీ మీటింగ్ వేసినారు. ఎప్పటినుండి పునరుద్ధరణ ప్రారంభిస్తారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — డబ్బు వసూలు అవుతున్నది. కొంత-రోడ్స్ కార్యక్రమం తీసుకొంటున్నారు. తిరుపతి దేవస్థానంవారు కొంత ఖర్చు భరిస్తా మన్నారు. వారు సత్రం కట్టిస్తామన్నారు. డస్ట్‌ప్రూఫ్ రోడ్స్ వేయటం, వాటర్ సప్లయి సౌకర్యాలుచేయటం, మొత్తం పునరుద్ధరణ కార్యక్రమం-ఇదంతా ఉన్నది.

Mr. Speaker.— May I inform the House that water supply scheme has been taken up. It is now under progress; perhaps when the answer was received by the Chief Minister he had no information about it and the Tirupathi Devasthanam Committee had taken up the construction of the choultry, they have called for tenders, it is now being finalised and somebody is entrusted with the work of the construction of the choultry which is estimated to cost about Rs. 31 lakhs and for the other works some estimates have been prepared

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) — ఇందులో పబ్లిక్ నుండి వసూలు అయిన మొత్తం ఎంత ఉంటుంది? ఇతర దేవాలయాలలో ఉన్న సర్‌ప్లస్ ఫండ్స్ నుండి వచ్చిన ఎమౌంట్ ఎంత ఉన్నది? ఈ రినోవేషన్ విషయంలో ఇంకా ఇతర దేవాలయాలు ఉన్నవని తెలుసుకదా. కాబట్టి అందుకు ఏదైనా ఒక ఫేజ్డ్ ప్రోగ్రామ్ ఉన్నదా? ఈ రినోవేషన్‌కు-ఏదైనా ఒక కండిషన్ ఉండి దానిమీద ఇది ప్రారంభిస్తున్నారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — పబ్లిక్ డబ్బు ఎంత ఆ వివరాలులేవు. ఇటువంటి పెద్ద క్షేత్రాలకు, పుణ్య క్షేత్రాలకు జరిగేటటువంటిది, అక్కడక్కడ ఉండే కొన్ని మంచి క్షేత్రాలకు, కామన్‌గుడ్ ఫండ్ తరఫునుండి కొంత సహాయం చేయటానికి వీలుంటుంది. మనకు కామన్‌గుడ్ ఫండ్ ఉంటుంది అన్నీ తీసుకోవటం సాధ్యంకాదు అనుకోండి. కొన్ని పుణ్యక్షేత్రాలు తీసుకోవటానికి అవకాశం ఉంటుంది. కొంత సహాయం చేయటానికి అవకాశం ఉంటుంది.

Mr. Speaker :—Further when Mr Venkatramayya was alive he was thinking of some such programme - a five-year programme - which I think he also discussed with the Finance Minister who is also interested in this matter. Unfortunately before the whole thing was finalised he passed away.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు — దానిని దృష్టిలో పెట్టుకొనే యీ విషయం అడిగాను. వెస్ట్ గోదావారి జిల్లాలో ఇంకో తిరుపతి —చిన్న తిరుపతి— ఉంది అది దృష్టిలో పెట్టుకొని అడిగాను. ఆ అభిప్రాయం ఏమైనా ఉందా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— నా వద్ద ఆ డిటెయిల్స్ లేవని మనవి చేశాను కాని కొన్ని దేవాలయాలకు సహాయపడాలని ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

Sri Ramachandra Rao Deshpande (Narayankhed) — I would like to know whether there is any Committee for this renovation at the State level and if so the names of the members

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — అన్ని నేమ్స్ నా దగ్గర లేవు. But it is a very influential committee headed by Dr. N. Sanjeeva Reddy, hon'ble Speaker is an important member of that and there are several others,

శ్రీ పి రాజగోపాలనాయుడు :— ఈ కామన్ గుడ్ ఫండ్ ఉన్నది. దీనిని పంచిపెట్టటానికి ఒక కమిటీ ఉన్నది ఆ కమిటీ రద్దు అయిపోయింది ఇంకోటి కాన్స్టిట్యూట్ కాలేదు. అందువల్ల యీ కామన్ గుడ్ ఫండ్ పంచి పెట్టటంలో ఆలస్యం జరుగుతున్నది. ఇప్పుడు కమిటీ కాన్స్టిట్యూట్ అయి పంచిపెడుతున్నారా?

Sri K. Brahmananda Reddy — I think we will shortly constitute that Committee, Sir.

శ్రీ పి. గున్నయ్య (కొత్తూరు) :— అధ్యక్షా, ఇది చాలా పవిత్రమైన దేవాలయము కాబట్టి దీని తాలుకు నమూనా, దాని తాలుకు పవిత్రత తెలుపుతూ ఒక పుస్తకం ప్రింటుచేసి సభ్యులకు వచ్చే అసెంబ్లీలోగా అందజేయ టానికి ఏదైనా ప్రయత్నం చేస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— చేయవచ్చును. రినోవేషన్ కమిటీవారికి మనవిచేస్తాను.

శ్రీ ఎస్. సుబ్బారెడ్డి (బద్వేల్) :— అది పవిత్రమైన దేవాలయము. కడపజిల్లాకు చాలా ప్రాముఖ్యత ఉండేది. పడమటి భాగంలో కర్నూలు జిల్లా నుండి కడపజిల్లాకు 15 మైళ్ళు రోడ్ వేస్తే —నెల్లూరు, కర్నూలు, కడప— యీ మూడుజిల్లాలకు సమన్వయంగా ఉంటుంది. అది ప్రజలుగాని, జిల్లాపరిషత్ గాని చేయటానికి అనుకూలంగా లేదు. ఆ దేవాలయము పవిత్రతను దృష్టిలో పెట్టుకొని ఆ రోడ్ వేయించటానికి ఆలోచిస్తారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :— సలహా బాగానే ఉంది. కాని ప్రస్తుతం కాదండి.

IRON ORE MINED IN THE STATE DURING 1964

102—

* 962 (4190) Q —*Sarvasri M Pitchiah (Payakaraopet) P. Subbiah, A Ramachandra Reddy (Bhongir)* —Will the hon Minister for Finance be pleased to state

(*a*) the quantity of iron ore mined in our state during 1964 (in tons) suitable for the purpose of manufacturing pig-iron,

(*b*) the quantity therein utilised in our State, and

(*c*) the quantity exported to other States ?

*The Minister for Finance (Dr M. Chenna Reddy)* —(*a*) 95, 234 99 Tonnes

(*b*) Nil

(*c*) Nil

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) ·— ఇది అంతా ఎక్స్‌పోర్ట్ చేశారా? ఎక్స్‌పోర్ట్‌చేస్తే, కాకినాడ ద్వారానా? బందరు ద్వారానా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి — బందరుద్వారా ఎక్కువ జరిగింది.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి — మన రాష్ట్రంలో ఏమీ వాడటంలేదా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — ఇప్పటికి ఇంకా వాడటంలేదు

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి .— అవసరం లేక వాడటంలేదా? లేక, ఉపయోగించవలసిన వస్తువుకాకనా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ·— దానికి సంబంధించిన యూనిట్స్ ఇంకా రాలేదు. అటువంటివి వచ్చినపుడు దానిని వాడతారు.

శ్రీ పి. సుబ్బయ్య ·— ఒకసారి మంత్రిగారు పిగ్ ఐరన్‌ప్లాంట్స్ కొన్ని స్థాపించి యీ ఐరన్ కన్‌సంప్షన్ చేస్తామని చెప్పిఉన్నారు. అటువంటి ఐడియా ప్రభుత్వానికి ఉన్నదా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి ·— ఉన్నదండి. ఏటా ఒక లక్ష టన్నులు ఉత్పత్తి చేయడానికి అని ఇండస్ట్రియల్ డెవలప్‌మెంటు కార్పొరేషన్‌కు లైసెన్సు ఇవ్వబడింది, దానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి, ఇంకో ప్రయివేటు పార్టీకూడ ఇంకొకటి కొత్తగూడెంలోనో; కాకినాడలోనో ఆ ప్రాంతంలో పెట్టాలని ఉంది. అదిపూర్తి అయితే కొంత కన్‌సంప్షన్ ఇక్కడ చేసుకోవచ్చును.

### Requirements of Iron in the State

403—

* 1248 (6196) Q —*Sri A Ramachandra Reddy* —Will the hon. Minister for Finance be pleased to state

(*a*) the quantity (in tons) of iron required for agricultural implements and implements for Government an private building construction every year in Andhra Pradesh,

(*b*) the quantity of Pig-iron required for small and large scale industries, and

(*c*) the quantity (in tons) iron and steel supplied by the Central Government during 1964-65 ?

*Dr M Chenna Reddy* —(*a*) The demand for controlled categories of Iron and Steel under Government Development schemes and for private buildings for construction purposes during 1964-65 was 16,100 (M Tonnes) The demand of controlled and decontrolled categories for purposes of agricultural implements was 16,000 (M. Tonnes) per year.

(*b*) Pig Iron required for large scale industries is 58,000 (Tonnes) and 9,000 Tonnes for small scale industries per annum.

(*c*) The quantity of Iron and Steel supplied under non-agricultural quota is 3,213 (M Tonnes) and 1891 (Tonnes) under agricultural quota

శ్రీ ఎ. రామచంద్రా రెడ్డి — మన అవసరాలకన్నా చాలా తక్కువ సప్లయిచేస్తున్నారు. మన అవసరాలకు సరిపోయినంత సప్లయిచేయక పోవటం వల్ల చాలా పనులు కుంటుపడుతున్నవి. దానికి ప్రభుత్వం ఏమి చేస్తున్నది?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి .— అదనంగా కావాలని, దానికొరకు కేంద్ర ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపటం, వారితో చెప్పటం, ఆ ప్రయత్నం చేయటం జరుగుతున్నది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు:—మనకు ఈ Iron చాల అవసరమై ఉన్నదిగదా! మన State లో Pig-iron plant పెట్టడానికి ప్రయత్నంచేస్తున్నారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—ఇంకో ప్రశ్న సందర్భంలో నేను యిదివరకే మనవి చేశాను. రెండు pig iron plants పెట్టాలనేటటువంటిది జరుగుతూ ఉన్నది.

శ్రీ కె. రామచంద్రా రెడ్డి (రామన్నపేట):—1964–65 లో మన రాష్ట్రానికి, వ్యవసాయానికి ఎంత యినుము కావాలని కోరబడింది? కేంద్ర ప్రభుత్వం ఎంత supply చేసినది?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—నేను మొదట యిచ్చిన answer లో ఉన్నది. 16,000 టన్నులు కోరితే 1891 టన్నులు [illegible]

శ్రీ వి విశ్వేశ్వరరావు —Pig iron plant పెట్టాలని Development Corporation కు యిచ్చామని అన్నారు. ఈ licence ఎప్పుడు యిచ్చారు? ఎప్పుడు production లోకి రావాలని ఉద్దేశించారు? మన రాష్ట్రంలో iron తరుగుతున్నది. అనేక రకాలుగా కోరినప్పటికీ కూడ దొరకడంలేదు. అందు వల్ల Development Corporation గాని, లేక private party గాని త్వరగా production లోకి రావడానికి ప్రభుత్వంవారు ఏమైన చర్య తీసుకుంటారా?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —ఈ లైసెన్సులు సెంట్రల్ గవర్నమెంటునుంచి యివ్వబడతాయి. అవి యివ్వబడ్డాయికూడ. ఒక సంవత్సరం పైన దాటిపో యింది. వారు ప్రయత్నాలు చేస్తున్నారు. దానికి తగిన ఏర్పాట్లన్నీ వారు చేసుకోనడం, దానికి మాటిమాటికి ఏమి జరుగుతోంది అనేది వివరంగా పరిశీలన చేసి వారికి ప్రోత్సాహం యివ్వడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఒకటి మాత్రం స్పష్టపరచవలసి యున్నది. ఏమి చేసినా pig iron plant వస్తే అంతా కేవలం మన State కే దొరుకుతుందని అనుకోవడం కూడ సరైనది కాదు అదంతా కూడ Central pool కు పోతుంది. అయినా వాటి అవసరం ఉన్నదని మేము కూడ ఒప్పుకొని తొందరపెడుతున్నాము.

శ్రీ ఎ. రామచంద్రారెడ్డి.—ప్రతి సంవత్సరం కేంద్ర ప్రభుత్వం మన అవసరాలకు సరిపోను పంపడంలేదు. ప్రతి సంవత్సరం ఏదో ఉత్తర ప్రత్యుత్త రములు చేస్తున్నాము అంటున్నారు. ఇప్పుడుకూడ అదేవిధంగా అంటున్నారు. ఇన్ని సంవత్సరాలనుంచి ఉత్తర ప్రత్యుత్తరములు చేస్తుంటే సాధించిన అభివృద్ధి ఏమిటి? గత సంవత్సరం కన్న ఈ సంవత్సరం ఎక్కువ చేశారా? ప్రతి సంవ త్సరము ఉత్తర ప్రత్యుత్తరములు చేస్తున్నాము అంటున్నారు, ఏమి అభివృద్ధి సాధించారు? ఏమి అభివృద్ధి సాధించబోతున్నారు?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —గౌరవ సభ్యులు చెప్పినట్లు కొంత విసుగ్గానే ఉంటుంది. కొన్నిటిలో తప్పనిసరి అయిపోయింది. Actual figures యిప్పుడు నాదగ్గర available గా లేవు. గాని రెండు మూడు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం కొంత పెరుగుతూ ఉన్నదని నేను మనవి చేస్తున్నాను.

LOAN TO SIRIS PHARMACY, VIJAYAWADA

~~404~~—

* 909 (1530) Q —*Sri V Visweswara Rao* —Will the hon. Minister for Finance be pleased to state.

(a) whether it is a fact that the Small Scale Industrial Development Corporation gave a loan to Siris Pharmacy at Vijayawada;

(b) if so, what is the amount given;

(c) whether the Siris Pharmacy pledged any property; and

(d) if so, the value of the property ?

*Dr. M Chenna Reddy* —(*a*) *Yes*, Sir.

(*b*) Rs 1,85,000

(*c*) *Yes*, Sir

(*d*) The firm has pledged fixed assets existing with them valued at Rs. 56,446 and those to be acquired out of the loan amount sanctioned which would work out to the value of Rs 2,46,660 against the loan of Rs 1,85,000 Thus the total value of the assets offered is Rs 3,03,106

శ్రీ వి. విశ్వేశ్వరరావు —లక్షరూపాయలచిల్లర యిచ్చారని,56,000 fixed assets యిచ్చారని మిగిలినది to be acquired యిచ్చారని చెప్పారు అది acquire చేశారా? ఎవరు acquire చేయబోతున్నారు అనేది వివరంగా చెప్పాలి. ఈయన ఈ corporation లో మెంబరేనా ? అయితే loan ఈ విధంగా తీసుకోడానికి అవకాశం ఉన్నదా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —"To be acquired" అంటే యిది acquisition అనేమాట కాదు ఈ Corporationtionనుంచి loan పోతే ఏ మెషినరీ అయినా కొనుక్కొంటే అది acquired by the party, that will be mortgaged Building కొరకు ఏదైన యిస్తే —building that is going to be constructed stands mortgaged in advance to the Corporation, that is the objective, and in that way it is being done General rule 75% కన్న ఎక్కువడబ్బు యివ్వము, 100రూపాయల property అక్కడ కనబడ్డది అన్నప్పుడు 75% యివ్వడం 25 % వారు పెట్టుకోవడం అనే పద్ధతిన జరుగుతోంది, రెండవ ప్రశ్న member of the corporation తీసుకోవచ్చునా అని. Member of the Corporation తీసుకోకూడదు అనేదిలేదు

శ్రీ వి. విశ్వేశ్వరరావు.-"To be acquired" అనేదానికి 100 రూపాయలు ఉంటే 75 వరకు యివ్వవచ్చును అంటున్నారు దీనివల్ల వారు buildings, factory సామానులు, లేకపోతే కొంతభూమి కొనబోతున్నారు అని మంత్రిగారి ఉద్దేశ్యంఅయిఉండవచ్చు. I presume like that అది జరిగిందా ? జరిగిన తరువాత ఈ loan యిచ్చారా ? జరగకముందే loan యివ్వడం జరిగిందా ?

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి .—"Loan releases" కూడ నాదగ్గర date-wise details ఉన్నాయి ఉదాహరణకు 30-10-1963 నాటికి for machinery కి Rs. 30,572/-being 75% of the total amount. అంటే 30,572 రూపాయల వెలగల మెషినరీ కొన్నప్పుడు కార్పొరేషన్ పక్షాన release అయింది 22,900 రూపాయలు. ఈ basis పైన from 30-10-1963 to 12-7-1964 different amounts release అయినాయి. Out of the sanctioned loan amount of Rs. 1,85,000/- the disbursed amout works out to Rs. 1,49,721/-.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు (నందిగామ).— "Managing Director of the Corporation" దానిలో కూడ director గా ఉన్నారా ?

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి:— ఉన్నారు అని విశ్వేశ్వరరావుగారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పాను.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు.— Director గా ఉన్నప్పుడు loan తీసుకో డానికి అవకాశం ఉన్నదా ? Can he use his position and take advantage and take loan ?

డాక్టర్. ఎం చెన్నారెడ్డి — అట్లా తీసుకోకూడదు అని లేదు. ఎవరు తీసుకున్నా under certain rules తీసుకోవాలి. There is the Corporation 15 or 16 people—Government officers and others are there, and the rules are there. Under these rules after careful scrutiny everything is done.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు — Government representatives ఈ company directors లో ఉన్నారా ? ఎంతమంది ఉన్నారు ?

Dr. M. Chenna reddy — No Not necessary ఈ loan కొరకు మేము Government directors ను పెట్టము

ESTABLISHMENTS OF SMALL SUGAR PLANTS

405—

* 969 (4400) Q.—*Sarvasri M Lakshmana Swamy (Kankhipadu) T. Sanyasi Naidu (Gajapathinagaram) P. Gunniah (Put by Sri P. Subbiah)* —Will the hon. Minister for Finance be pleased to state :

(*a*) whether the Government propose to establish small sugar plants in the State with a capacity of one ton, and

(*b*) if so, the details of the scheme ?

*Dr. M Chenna Reddy* —(*a*) No, Sir

(*b*) Does not arise

శ్రీ పి. సుబ్బయ్య — ఇదివరకు ప్రశ్నల సందర్భంలో నంద్యాలలో ఒక Sugar plant పెడతామని, ఆలోచనలో ఉన్నది అట్లా అని చెప్పి ఉన్నారు. ఇప్పుడు 'No' అంటున్నారు ప్రభుత్వం ఏమైన ఆలోచనచేసి చెపుతారా ?

డాక్టర్. ఎం. చెన్నారెడ్డి — నంద్యాలలో ఒక పెద్ద sugar factory కొరకు ఉన్నది. That is what is called a small sugar factory Small sugar factory గవర్నమెంటు పెట్టాలని లేదు. Small sugar factories Khadi Board వారు, All India Khadi Commission వారి funds తో వారి ప్రోత్సాహంతో 20 ఫాక్టరిలు పెట్టాలని ఉన్నది, అందులో నంద్యాలకూడ ఉండి ఉండవచ్చు నేను యిప్పుడేం చెప్పలేను నాదగ్గర ఉండేటటువంటి సమాచారంలో 10 మాత్రమే పెట్టాలని ఉన్నది. మొదటి instalment లో కృష్ణా, కర్నూలు, వైజాగ్, తూర్పుగోదావరి, శ్రీకాకుళం, నల్లగొండ, అనంతపురం, నెల్లూరు జిల్లాలు అని ఉన్నది. కర్నూలులో నంద్యాల అయితే కావచ్చుకూడ. దానివి నేను కాదనను. నంద్యాలలో ఒక పెద్ద ఫాక్టరి కావాలనే proposal ప్రాథమికంగా ఉండే వారి దగ్గరనుంచి వస్తున్నది. ఈ చిన్న ఫాక్టరీలు All India Khadi Commission వారి సహాయంతో పెట్టబడుతున్నవి.

* శ్రీ పి. గున్నయ్య — శ్రీకాకుళం, కడప మొదలైనటువంటి వెనుకబడి నటువంటి జిల్లాలలో చిన్న చిన్న industries చాల అవసరం కాబట్టి ఇవి తప్పని సరిగా ఈ ప్రభుత్వం నెలకొల్పడానికి ఏర్పాటు చేయాలి ఈ చిన్నతరహా ఫ్యాక్టరీ కట్టుకోడానికి ప్రభుత్వం ఎంత loan యిస్తున్నది, దానికి అయ్యే ఖర్చు ఎంతో తెలవిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి·— Khadi Board వారు పెట్టేటటువంటి కార్యక్రమాన్ని మళ్ళీ State Government duplicate చేయడం అంత ఉప యోగంగా ఉండదు అనే ఆలోచనకూడ మనం గమనించుకోవాలి దీనికయ్యే ఖర్చు మొత్తం అంతాకూడ Khadi Commission వారు ఋణంగా యిస్తే ఖాదీబోర్డువారు పెట్టాలి. 20 ఫ్యాక్టరీలు పెట్టాలని వారి అంచనా ప్రకారంగా లక్ష, లక్ష 20 వేల రూపాయలవరకు ఒక్కొక్క ఫ్యాక్టరీకి అవుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ) — ఖాదీబోర్డువారు కొన్నిటికి యిట్లాంటి చిన్న ఫ్యాక్టరీలకు కొంత subsidy యిచ్చారు కొంత loan యిచ్చారు రాష్ట్రంలో ఉన్నటువంటి యిటువంటి ఫ్యాక్టరీల functioning మీద ఏమైన report ఉన్నదా ? సక్రమంగా functioning చేస్తున్నదని ప్రభుత్వానికి అభిప్రాయం ఉన్నదా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి·— అది ఉన్నది. నిడదవోలులో యిదివరకే ఖాదీ కమిషన్‌వారు నేరుగా నడిపిస్తున్నారు. ఇప్పుడు నూజివీడు, రేపల్లెలో పెట్టేటటువంటివి యింకా production కు వచ్చి, దానియొక్క results ను మనం review చేసేటంత volume లో యింకా results రాలేదు. నిడదవోలుది బాగానే జరుగుతున్నదని కమిషన్‌వారి అభిప్రాయం.

INDUSTRIAL ESTATES FOR EVERY TALUK

406—

* 1103 (5233) Q —*Sri P.O. Satyanarayana Raju (Kosigi)* —Will the hon Minister for Finance be pleased to state·

(*a*) whether there is any proposal with the Government to have an Industrial Estate in each taluk in our State; and

(*b*) if so, the steps taken by the Government in this matter?

*Dr M Chenna Reddy*.—(*a*) No, Sir.

(*b*) Does not arise

శ్రీ వి. విశ్వేశ్వరరావు·— మంత్రిగారు 'No' అని చెప్పుతున్నారు. కొన్ని కొన్ని సమితులలో industrial estates ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం వారు ఆలోచిస్తున్నారా ? అయితే కృష్ణాజిల్లాలో గన్నవరం, [illegible] Industrial estates ను ప్రారంభిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — రెండు, మూడు సంవత్సరాలకు పూర్వం మనరాష్ట్రం అంతటా ప్రతిజిల్లాలో అదివరకు ఉండేటటువంటివి కాకుండా rural industrial estates పెట్టాలని department వారు ఆలోచించి అందరికి circulars, జిల్లాపరిషత్ వారికి పంపించడం జరిగింది. ఆ basis పైన కృష్ణాజిల్లాలో గన్నవరంలో పెట్టాలని గౌరవసభ్యులు చెప్పినమాట నిజమే వారు సలహా యిచ్చారు. అంతేకాకుండా District Industrial Seminar జరిగినప్పుడు దానితోపాటు ఘంటసాలలో కూడ ఉచితంగా భూమి దొరికితే ఎందుకు పెట్ట కూడదు అనే మాటపైన చర్చలు జరిగినాయి. అది యదార్థము. నేను ఒప్పు కుంటున్నాను అయితే ఇప్పుడు ఉండేటటువంటి industrialization programme యొక్క tempo ను బట్టి అనవంగా industrial estates ను పెట్టకుండా industrial areas పెట్టి గవర్నమెంటు land provide చేసి కొనుక్కొని దానిని బాగా develop చేసి, దానికి కావలసినటువంటి సదుపాయాలు చేసి యిచ్చేటటు వంటి కార్యక్రమం ఉంటేనే బాగా ఉంటుంది Buildings కట్టుకొనేదానికి different fianancing institutions ఉన్నాయి వాళ్ళ సహాయం యిప్పించాలి. ఇప్పిస్తే దానివల్ల industrialists కట్టుకుంటారు. పని బాగా జరుగుతుందనే ఆలోచన మొత్తం భారతదేశం అంతటా ఉన్నది మన రాష్ట్రం ఆ విధానాన్నే ఆలోచన చేస్తున్నది.

శ్రీ డి సీతారామయ్య (మదనపల్లి) — ఈ రూరల్ (ఎయిడెడ్) ఇండస్ట్రియల్ ఎస్టేట్సు వున్నవి వాటిని ప్రతి రెవిన్యూ డివిజన్‌కు ఒక్కొక్కటి చొప్పున పెడితే బాగుంటుంది. ఇప్పుడు అక్కడక్కడ ఒక్కొక్క రెవిన్యూ డివిజన్‌లో రెండు మూడు కూడా వున్నవి. కొన్నిచోట్ల అసలు లేవు అలా గాకుండా, ఇకమీదట ప్రతి రెవిన్యూ డివిజన్‌లోనూ ఎయిడెడ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్సుగాని, రూరల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్సుగాని పెడితే బాగుంటుంది ఆ విధంగా ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —రెవిన్యూ డివిజన్ వైజ్‌గా గాని, తాలూకా వైజ్‌గాని, గాకుండా, ప్రస్తుతం ఇండస్ట్రియల్ ఎస్టేట్సు రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవాలనే నిర్ణయం చేసుకొని, హైదరాబాదు, వైజాగ్, విజయవాడ మొదలైన ముందుకు వస్తున్నచోట్ల పెట్టుకొనడం, అలాగే ఇంకా ఆయా జిల్లాలలో ఎక్కడయినా రెస్పాన్స్ వస్తే అక్కడకూడా గవర్నమెంటు లాండ్‌గాని, ప్రైవేటు లాండ్‌గాని, వున్నదేమో చూడమని ఆ వివరాలన్నీ చూడవలసినదిగా ఆయా జిల్లా కలెక్టర్సును అడగడం జరిగింది. దానికి అవసరమైన రివాల్వింగ్ ఫండుమకూడా ఏర్పాటుచేసే విషయం ఆలోచించడం జరుగుతున్నది. ప్రతి రెవిన్యూ డివిజన్‌లోను, ప్రతి తాలూకాలోను అని కమిట్ కావడం కాకుండా, రెస్పాన్స్ వస్తున్నచోట ప్రతి చోటకూడా ఏర్పాటు చేయాలనే విధంగా యీ విషయం ఆలోచనలో వున్నది.

శ్రీ వి. వెంకటేశ్వరరావు — ప్రభుత్వం యిప్పుడు అవలంభించబోయే పద్ధతి వలన కొంత అయినా నష్టం లేకుండా వుంటుంది. అయితే, యిప్పుడు

వున్న గవర్నమెంటు ఇండస్ట్రియల్ ఎస్టేట్సు అన్నీ కూడా ప్రైవేటు వ్యక్తులకు ధర్మం చేయాలనే పాలసీ తీసుకున్నట్లుగా అనౌన్స్ చేసినట్లు తెలుస్తున్నది. అది నిజమేనా, అయితే ఎప్పటినుండి అమలు చేస్తున్నారు?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —ఇప్పుడు అమలు జరుపబోతున్న పద్ధతివలన ప్రభుత్వానికి నష్టమనే ప్రశ్న ఏమీలేదు. Including the actual cost including the interest accrued on the amount that we have to invest - all that will be charged to the industrialists Even then this is going to be very economical and will be a great incentive for the individual industrialist. ఇదివరకువున్న ఇండస్ట్రియల్ ఎస్టేట్సు ధర్మంచేసే క్వొశ్చన్ లేదు. హైర్ పర్ఛేజ్ - సిస్టంపై చేయాలనేది ఆలోచన నిజానికి, గవర్నమెంటుకు జరుగుతున్న నష్టం ఏవిధంగా వుందోకూడా కొద్దిగా మనవిజేస్తాను. సబ్సిడైజ్డ్ లోన్స్‌లో 50 పర్సెంట్ 700 రూపాయిలు రెంట్‌వున్నచోట 350 రూపాయిల వరకు గవర్నమెంటుపై పడుతున్నది వీటిపై గ్లామర్ పెరుగుతున్నదికూడా దీనివలన గవర్నమెంటుకు తీరని నష్టం వస్తున్నది అందువలన, వీటన్నింటిని జాగ్రత్తగా ఆలోచించి హైర్ పరిఛేజ్ క్రింద, ఇప్పుడు వుండే మార్కెట్ రేట్సును బట్టి ఫిక్స్ చేసి, అమలు జరపాలనే వుద్దేశ్యంతో ఇండస్ట్రియల్ రిప్రజెంటేటివ్స్‌ను సంప్రదించి ఒక నిర్ణయానికి రావడంజరిగిందని మనవి జేస్తున్నాను.

శ్రీ ఎం లక్ష్మణస్వామి —ఇండస్ట్రియల్ ఎస్టేట్సును అమ్ముతామని పేపర్సులో వచ్చింది. అది ఎంతవరకు నిజం?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —నేను ఇప్పుడే స్పష్టపరచాను.

శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి).— ఇప్పుడు వున్న ఇండస్ట్రియల్ ఎస్టేట్సు సంతృప్తికరంగా పని చేస్తున్నాయా? కొన్ని రామెటీరియల్ లేక మూత పడుతున్నవి. వాటిని రెగ్యులరైజ్ చేయడానికి గాను ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటున్నది?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —కొంతకాలం క్రిందట ఎస్టాబ్లిష్ అయినవి బాగానే పని చేస్తున్నవి. హైదరాబాదులోని, సనత్‌నగర్‌లో నున్న ఇండస్ట్రియల్ ఎస్టేటు బాగానే పని చేస్తున్నది. అది ఒక షేప్‌కు వచ్చినది. అట్లాగే విజయవాడ, విశాఖపట్నంలో కూడా. రామెటీరియల్ లేక బాధపడుతున్న విషయం నిజమే. ఈమధ్య మరింత విపరీతంగా తగ్గిపోయినది ఇంతకుముందు 12 కోట్లు వుంటే అది యిప్పుడు ఒక కోటి తగ్గిపోయింది. పన్నెండుకోట్లే సరిపోవనుకుంటే ఒక కోటికి కట్ చేయడం యీ యింటర్నేషనల్ మానెటరీ సిస్టంలో తప్పనిసరి అయినది. అయితే యిది టెంపొరరీ ఫేజ్ అనే ఆలోచనతో దీనిని మనం సహించవలసి వస్తుందని అనుకుంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల):—ఇండస్ట్రియల్ ఎస్టేట్సు అమ్మే సందర్భంలో—ఆ ఎస్టేట్సులో అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్సు అని కొన్ని పెట్టారు— ఇప్పుడు కొనబోయేవారికి పనికిరాని, రోడ్డు మొదలైన ఏర్పాట్లు కొన్ని వున్నవి, కొనేవారిపై వీటి ఖరీదులు కూడా, వడ్డీతోపాటు వేస్తారా? రెండవది—ఒక బిల్డింగులో కామన్ పార్టిషన్‌వాల్స్ వున్నవి. కామన్ డ్రైనేజ్‌తో [illegible]

రిడ్రెయిన్ యింకొకరిదానిలోకి వస్తుంది. గవర్నమెంటు మేనేజ్‌మెంటు వున్నంత కాలం ఫర్వాలేదు, సర్దుకుంటారు, అందువలన సెప్టిక్ లెట్రిన్స్, యితర ఏర్పాట్లు విడివిడిగా చేసి అమ్మే ప్రపోజల్స్ పెట్టడానికి ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —అడ్మినిస్ట్రేటివ్ ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించి అక్కడ పనిచేసే వారికి సహకారం, సహాయం ఎప్పుడూ ఉంటాయి అది గవర్నమెంటు అమౌంట్‌లోకి వస్తుంది ఇంక రోడ్ల విషయం చెప్పారు. మునిసిపల్ లిమిట్సులో దేనికైనా లేఔట్ వేసినప్పుడు ఆ రేట్స్ ఆ లాండ్ యొక్క ఓనర్ పైనే పడుతుంది. రోడ్లు వారికి కూడా అవసరమే గనుక ఆ ఖర్చు వారిపైనే పడుతుంది ఇంక డ్రైనేజి విషయంలో, బొంబాయిలో ఫ్లాట్ సిస్టంలో వున్న విధంగా-అది మనకు అంత అనుభవంలో లేదు. బొంబాయిలో వుంది-కామన్‌గానే వుంటాయి ఆ విధానాన్ని అమలు జరపడానికి ప్రభుత్వం పూనుకుంటుంది. ఆ వివరాలలోనికి నేను యిప్పుడు వెళ్ళవలసిన అవసరం లేదు. వారికి ఏ యిబ్బంది లేకుండా ప్రభుత్వం చేస్తుంది

శ్రీ పేట బాపయ్య (తిరువూరు).—ఈ ఇండస్ట్రియల్ ఎస్టేట్సు మరింత జయప్రదంగా పని చేయాలంటే వీటిలో చాలా మంది టెక్నీషియన్స్‌ను ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. వారిని మన రాష్ట్రములోనే తయారు చేసుకొనే నిమిత్తం, ఇండస్ట్రియల్ ట్రెయినింగు యిన్‌స్టిట్యూషన్స్‌ను మరింత విస్తృతంగా మన రాష్ట్రంలో ఏర్పాటు చేసుకొనడానికి కేంద్ర ప్రభుత్వం యీ సంవత్సరం ఏమైనా అదనంగా శాంక్షన్ చేసినదా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—అది చాలా పెద్ద ప్రశ్న చాలా వివరాలకు సంబంధించినది కూడా అయినప్పటికి క్లుప్తంగా చెబుతాను. అటువంటి ప్రోగ్రాం వున్నది. పాలిటెక్నిక్స్‌లో కూడా అటువంటి అవకాశం కలుగజేసుకుంటున్నాం. ప్రత్యేకంగా ఇప్పుడు కొన్ని స్కూల్సు వున్నవి నాలుగవ ప్రణాళికలో దీనిని మరింత పెంపొందించడానికి గాను ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు కూడా అదనంగా ప్రొవిజన్స్ కలుగజేయడానికి ఆలోచిస్తున్నది

శ్రీ పి గున్నయ్య.—పారిశ్రామికాభివృద్ధి విషయం ఆలోచించడానికి ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు డైరెక్టరుగారు వున్నారు, స్టాఫ్ వున్నది. అయితే శాసనసభ్యులకు, యీ యిండస్ట్రీస్ డిపార్టుమెంటుకు ఏవిధమైన సంబంధం లేకుండా వున్నది. దేశంయొక్క అభివృద్ధి పరిశ్రమలపై ఆధారపడివున్న యీ సమయంలో యీ విషయమై మరింత చురుకుగా పనులు జరిగే నిమిత్తం శాసనసభ్యులు, ఇండస్ట్రీస్ డైరెక్టర్, ఆ జిల్లా కలెక్టరుతో ప్రతి జిల్లాలో ఒక కమిటీని ఏర్పాటుచేసి, వారు ప్రతి సంవత్సరం రెండు మూడు సార్లు సమావేశం అయేట్లుగా చేస్తే బాగుంటుంది. ఆ విధంగా ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—ఈ సలహా మంచిదే. ఇండస్ట్రీస్‌కు సంబంధించి యిప్పుడు జిల్లా పరిషత్తులో స్టాండింగు కమిటీ వున్నది. వారు చెప్పినట్లుగా యీ విషయంలో మరింత దోహదం యివ్వడానికి శాసనసభ్యులు, యితరులు ముందుకు

వస్తే మరికొన్ని అధికారాలు యీ విషయమై స్టాండింగు కమిటీకి అప్పగించాలని ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు ఆలోచిస్తున్నది.

శ్రీ సి. బాలిరెడ్డి (పులివెందల) —పరిశ్రమలను ఏర్పాటుచేసే విషయంలో కొన్ని కేంద్రాలను ఎన్నుకుంటామని చెప్పారు ముఖ్యంగా గ్రామ ప్రాంతాలలో విరివిగా వీటిని ఏర్పాటు చేయడానికి గాను ప్రిఫరెన్స్ ఏమైనా యిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —ఈ కేంద్రాలను మేము ప్రత్యేకంగా ఏర్పాటు చెయ్యం.ఆయా జిల్లాలలో రెస్పాన్స్‌ను బట్టి అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుంది ఇప్పుడు గౌరవసభ్యులు చెప్పినట్లుగా గ్రామ ప్రాంతాలలో పరిశ్రమలు ఎక్కువగా పెట్టే విషయం ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది.

శ్రీ పి. రాజగోపాలనాయుడు —ఇండస్ట్రియల్ ఎస్టేట్సులో దుర్వినియోగం జరుగుతున్నదని-సెంట్రల్ కోటాలన్నీకూడ- సి. ఐ. డి. వారు పదిపదిహేనుచోట్ల రెయిడ్‌చేసి పట్టుకున్నారని తెలుస్తుంది అవి నిజమేనా, అయితే చెక్ చేయడానికి ప్రభుత్వం పూనుకుంటుందా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —చాలా కొరతవున్నప్పుడు దుర్వినియోగం కావడానికి అవకాశాలు, పరిస్థితులుకూడా వుంటాయి. లేవని నేను చెప్పలేను కాని, అవి ఎంతఎత్తున జరుగుతున్నాయో చెప్పడం కష్టం. స్టెయిన్‌లెస్ స్టీలు విషయములో నేను ఇదివరకు యీ హౌస్‌లో మనవిచేశాను- గౌరవసభ్యులు ఎక్కడైనా అట్లా దుర్వినియోగం జరుగుతోందని తెలిస్తే చెబితే స్వయంగా తీసుకువెళ్లి ఆఫీసరులతోసహా, ఎంక్వయిరీ చేయించడానికి సిద్ధంగా వున్నానని చెప్పాను. ఒకగౌరవ సభ్యులు అట్లా చెప్పారు, సంతోషం కొన్నిపొరపాట్లు కనబడ్డాయి వెంటనే చర్యతీసుకున్న విషయంకూడ గౌరవసభ్యులకు తెలును ఇప్పుడు సెంట్రలువారు చేస్తున్న దాడి రిపోర్టులు మాకుతెలియదు. దుర్వినియోగం కంటె మరొకచోటనుంచి కొంత స్టెయిన్‌లెస్ స్టీల్ తెచ్చివున్న కోటాకంటె ఎక్కువ ఎట్లా వాడారు అనేదివుంది. అది టెక్నికల్‌గా తప్పు అయినా ప్రాక్టికల్‌గా తప్పనిసరి అయిపోతుంది వర్కర్స్‌ను ఫీడ్ చేయడానికి కొంత కొంత తెచ్చుకుంటారు ఇదివరకే డిస్కషన్స్‌లోకూడ మనవిచేశాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు —రూరల్ ఇండస్ట్రియల్ ఎస్టేట్సు విషయంలో మంత్రిగారు గన్నవరం, ఘంటసాలలలో ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేశామని చెప్పారు. మరి సెంట్రలు గవర్నమెంటు పాలసీవల్ల దానిని మానేసినట్లుగా అర్థమవుతోంది. మంత్రిగారు బహిరంగసభలో చెప్పారు. ఆ పాలసీ మార్చినప్పటికీకూడ వాటిని ప్రారంభిస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — నేను బహిరంగంగా చెప్పినమాటలు ఎక్కడా రికార్డు కాకపోవచ్చు కాని యీ స్కీములు మొత్తం డిస్ట్రిక్టులలో పెట్టినప్పుడు కృష్ణాజిల్లాలో భూములు ఉచితంగా యివ్వడం కష్టంగా వుండేచోట యిద్దరు వస్తున్నారు. కాబట్టి యిస్తామన్నారు. పాలసీ మారడంలేదు, ఆ ఏరియాలలో లోకల్ ఎంట్రప్రెన్యూర్స్ ముందుకువస్తే బిల్డింగ్సు కట్టుకోడానికి ఫినాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్‌నుంచి డబ్బుయిప్పించడం-ప్రభుత్వం కట్టిగా ముక్కి తీసుకోవాలి,

రెండు తీసుకోడం జరుగుతోంది రెస్పాన్స్ బాగావుండేచోట బిల్డింగ్స్ కట్టుకోడానికి, మెషీన్స్ తెప్పించుకోడానికి తప్పకుండా సహాయంచేసే కార్యక్రమం ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు తీసుకుంటుంది దానితోపాటు అక్కడ వర్క్‌షాపు పెట్టవలసివచ్చినా ఇండస్ట్రీస్ డిపార్టెమెంటుపక్షాన అడ్మినిస్ట్రేషను చేయవలసివచ్చినా యిబ్బంది వుండదు. ఆస్కీము ఛేంజికావడంవల్ల వారి ప్రాంతంలోమాత్రం యిబ్బంది వుండదు.

శ్రీ కె గోవిందరావు.—ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ వంటివి రాష్ట్రంలో కొన్ని పెట్టబోతున్నారన్నారు ఆంధ్రరాష్ట్రంలో చాలా ముఖ్యమైన పారిశ్రామిక ప్రాంతమైన విశాఖపట్టణంలో అటువంటి ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటు పెట్టబోవడం లేదని వార్తవిన్నాము. అది ఎంతవరకునిజం?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అటువంటి నిర్ణయం లేదు.

శ్రీ కె. నర్సయ్య (పొందూరు) —బారువాలో కాయిర్ ఇండస్ట్రీస్కూలు అకస్మాత్తుగా మూసివేయడానికి కారణం ఏమిటి, ఆ ఇన్‌స్ట్రక్టర్సును ఎక్కడైనా అబ్‌జార్బ్ చేస్తారా లేక ఊస్ట్ చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —అది యీ ప్రశ్నపై ఉత్పన్నం కాదుకాని నాకు ఆ సమాచారం గుర్తువుంది బారువాలో కాయిర్ ఇండస్ట్రీకి సంబంధించి లాండ్ అక్వయిర్ చేసి బిల్లింగు కట్టడంజరిగింది కాయిర్ బోర్డుసెంట్రల్ గవర్నమెంటుది వుంది. వారు డబ్బు ఇచ్చారు. కట్టారు. అక్కడ కేవలం ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూటు కాకుండా ఇండస్ట్రీ కూడ నడిపించబడుతోంది. ఆ ప్రాంతంనుంచి గౌరవ సభ్యులు లచ్చన్నగారు కూడ నాకు రిప్రజెంటేషను పంపించారు, పరిశీలన చేశాము. ఆ బిల్డింగు దురుపయోగం చేయకుండా ఇండస్ట్రీ నడుస్తుంది. ఈ ట్రెయినింగులో కార్పెంట్రీ, బ్లాక్‌స్మిత్ మున్నగునవి నేర్పేవారికి అనుభవం వుండేవారిని మంచి జీతాలు యిచ్చి పెట్టడం లేదు అవి ఇవాల్యుయేషనులో కనబడటంవల్ల అన్నిటికీ సమర్థులైనవారిని ఎక్కువజీతాలు యిచ్చి అనుభవం వున్నవారిని వేసి ట్రెయినింగు యిప్పించాలనే ఆలోచనలో వున్నాము. శ్రీకాకుళం మొత్తానికి అక్కడే పెట్టాలా మరొకచోట పెట్టాలా అనే నిర్ణయం జరగలేదు. అందులో పనిచేసేవారెవ్వరినీకూడ త్రో అవుట్ చేయము, అనెంప్లాయిమెంటు రాదు.

## AUDIT OF ACCOUNT BY THE KHADI AND VILLAGE INDUSTRIES BOARD

**407—**

* 925 (2080) Q.—*Shri A. P. Vajravelu Chetty* (*Put by Sri Vavilala Gopalakrishnayya* (*Sattenpalli*):—Will the hon Minister for Finance be pleased to state :

(a) Whether the accounts of the Andhra Pradesh Khadi and Village Industries Board have been audited so far; and

(*b*) if so, whether copies of the Audit Report be placed on the Table of the House ?

*Dr M Chenna Reddy* —(*a*) The accounts of the Andhra Pradesh Khadi and Village Industries Board from 1955-56 to 1958-59 have been audited by the Chartered Accountants and test audit done by the Accountant General upto 31-3-1963

* (*b*) Reports of the Statutory audit are placed on the Table of the House

శ్రీ వి విశ్వేశ్వరరావు :— 1956-59 సంవత్సరాల అక్కౌంట్సు మాత్రమే టేబిల్ మీద పెట్టారు 63 వరకు టెస్ట్ ఆడిట్ జరిగింది అన్నారు. మనం 65 వ సంవత్సరంలో వున్నాము, అంటే 6 సంవత్సరాల రిపోర్టులు లేవన్న మాట. వాటిలో వారిచ్చిన సూచనలు ఏమిటి ? ఆడిటర్ జనరల్ చెప్పినవి టెస్ట్ ఆడిట్ లో బయటకు వచ్చాయా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి.— ఖాదీబోర్డుకు సంబంధించిన అక్కౌంట్స్ పరిస్థితి అంతమంచిగా లేదనేది నేను అంగీకరిస్తున్నాను. అందులో అక్కౌంట్స్ ఆఫీసరును ప్రత్యేకంగా పెట్టకుండా వుండడం—మొట్టమొదటిసారి మిడిల్ ఆఫ్ 1961 వరకు అక్కౌంట్స్ ఆఫీసరు లేరు అక్కౌంట్స్ ఆఫీసరును ఇప్పుడు పెట్టడం జరిగింది. ఫినాన్షియల్ అడ్వయిజర్, ఛీఫ్ అక్కౌంట్స్ ఆఫీసరులను మిడిల్ ఆఫ్ 63 లో ఏర్పాటుచేశాము. పాత అరియర్స్ అన్నీ క్లియర్ ఆఫ్ చేసి, యీ రిపోర్టులు అచ్చు వేయించి అందించడం జరిగింది. మిగతావి ఇప్పుడు జరుగుతున్నాయి 62 నుంచి ప్రతి అక్కౌంటుకూడ రెగ్యులర్ గా జరుగుతూ, ఇప్పుడు వుండే రూల్సు ప్రకారం ఆడిటర్ జనరల్ ఆడిట్ చేస్తున్నారు ఓల్డ్ అరియర్స్ వరకు ఇప్పుడుఉండే ఛీఫ్ అక్కౌంట్స్ ఆఫీసరు, బోర్డువారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకొని అరియర్స్ సెల్ కూడ ఏర్పాటుచేసి, చేస్తున్నారు. పూర్తికాగానే తొందరలో హావుస్ ముందు పెడతానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి. —గత పది సంవత్సరాలకు సంబంధించి-56 నుంచి 65 వరకు—నాలుగు సంవత్సరాల రిపోర్టులు మాత్రమే పెట్టారు. మంత్రి గారు కారణాలు చెప్పారు 1957 కు సంబంధించినంతవరకు అక్కౌంట్స్ 1961 వ సంవత్సరంలో తయారుచేశారు 1958వ సంవత్సరానికి 1963లోను 1959 ది 1964 లోను 4-5 సంవత్సరాల వ్యవధి తరువాత తనిఖీ చేయడంవల్ల ఉపయోగం ఏమిటి? 59 నుంచి యీ నాటివరకు అసలు రాలేదు. ఈ మధ్య ఆఫీసర్సును వేశామంటున్నారు మరి వారు ఏమి చేస్తున్నట్లు ? ఆఫీసర్సు లేనప్పుడు మూడు నాలుగు సంవత్సరాల వ్యవధి తరువాతనైనా తయారుచేశారు. ఆఫీసర్సును వేసిన తరువాత ఇంతవరకు ఒక అక్కౌంటుకూడా రాలేదు.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి.—1956-59 సంవత్సరాలవి అరియర్స్ యీ ఆఫీసర్సు వచ్చినతరువాత క్లియర్ చేశారని మనవి చేశాను. 1959-60 అక్కౌంట్స్ ఆడిట్ చేయడం జరుగుతోంది. 56 నుంచి 59 వరకు నాలుగు సంవత్సరాలవి

* Printed as appendices at the end of the debates.

అకౌంటింగ్, ఆడిటింగ్ యివన్నీ పూర్తయి రిపోర్ట్సు సమర్పించాలని మనవి చేశాను. అది ఇప్పుడు వచ్చిన స్టాఫ్ చేయడం— 63 తరువాత ఆడిటర్ జనరల్ చేస్తున్నారు 63-64 అక్కౌంట్స్ ఇప్పుడు ఎక్కౌంటెంట్ జనరల్ ఆడిట్ చేస్తున్నారు. సెప్టెంబరు 63 తరువాత అక్కౌంట్స్ అప్ టు డేట్ గా వున్నాయి. ఆడిటింగుకు క్రొత్తగా అక్కౌంటెంటు జనరలుకు ఏజెన్సీ డివైజ్ అయింది కనుక 63-64 వి చేస్తున్నారు 64-65 వి కూడ యీ సంవత్సరం పూర్తి అయితే అప్ టు డేట్ అవుతాయి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం:— మంత్రిగారు చూచే ఉంటారు — ఆడిట్ రిపోర్టులో ఒకచోట 7-10-6193 లో — 'When our assistants called on at the Board office, all the statements were not kept ready and we were requested to take up the audit on the plea that the statements would be furnished in due course The audit had to be discontinued for want of trial balance sheets" అని వ్రాసారు మరొకచోట "Entries of cash book have not been checked there No trial balance sheet has been struck No attempt has been made to prepare the periodical income and expenditure on accounts and balance sheets అని వ్రాసారు, ఇంకా మరొక రిపోర్టులో The bills are no" countersigned అన్నారు, నేను sample కు చదివాను. వాటికి responsibility fix చేసి ఏమైనా action తీసుకుంటారా? ఏదో అయిపోయింది, ఏదో ఖద్దరు కదా అని వదలి పెడతారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి — Irregularities ఉన్నాయి, నిజమే. విశ్వనాథం గారు చూపించింది కూడా మెచ్చుకే, ఆడిట్ రిపోర్టులో objections ఉంటాయి, Accounts సరిగా లేవని మొదటనే మనవిచేసాను ఖద్దరు బోర్డు అని ఉపేక్ష వహిస్తారా అన్నారు. అట్లా ఉపేక్ష వహించకుండా అపేక్షతోనే పరిశీలన చేస్తాంఅని మనవిచేస్తున్నాను.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి (మిడ్తూరు) — 1959 వరకు ఉన్న books ఇచ్చారు వీటిని చదివి లాభం లేదని తెలుస్తోంది, Opening లోనే ledger గురించి ఈ విధంగా చెప్పారు; "Many of the opening balances were not brought forward. In certain cases even revenue items have not been brought forward from previous year Revenue accounts have not been closed in the income and expenditure account for the previous year ledger book. The log book has not been produced to us for our verification We draw your attention in our report for the year ended 31-3-1957 on page 9 under the topic of log book and regret to note that steps have not been taken so far in that direction." In the face of this, it is unneces ary to go through the other portions As Mr Viswanatham pointed out, will the Government try to fix the responsibility on the person .. ..

*Mr. Speaker:*— If they are existing in some cases in the name of fictitious persons, some people have taken away and if they want to proceed against any person, that person would not be existing.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—ఆ విధమైన loans ఇచ్చిన వారిపై responsibility fix చేసి action తీసుకుంటారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:—అయ్యపరెడ్డిగారు, విశ్వనాథంగారు చెప్పిన దానికి సప్లిమెంటు చేసారు లోన్స్ ఇచ్చినవారు చెప్పరంటే తీసుకోవడం పొరపాటు, ఖాదీ బోర్డులో చాలా అన్యాయంగా జరిగిందని బాధతో అంగీకరిస్తున్నాను. రెండు సంవత్సరాలుగా పంచాయతీ సమితులకు అప్పగించి వారి పర్యవేక్షణ ఉంటుందనే సంతృప్తితో ఇది చేయడం జరుగుతోంది, విశ్వనాథం గారు సెలవిచ్చినట్లు loan ఇచ్చే agency ఎందుకు fictitious personsకు ఇచ్చారు, వారిపై చర్య తీసుకుంటారా అంటే—The staff which has indulged in wrong accounts are not keeping proper accounts and all that I can not give a straight assurance but as far as possible under the rules whatever that can be done we will try our best

Mr Speaker —Even if I give one hour, I do not think I will be doing justice so far as this is concerned In view of the statement made by the Minister for Finance, I think we can wait for some time and then see ..

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —మా అభిప్రాయం చెప్పనివ్వండి, గురజాడ అప్పారావుగారి మాటలు అమలు జరుగుతున్నాయి.

Mr Speaker —This seems to be a very important question. I will allow

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—నేను ప్రశ్న వేస్తేనే important అంటే ఎట్లా ? మిగతా వారు అయితే unimportant అవుతుందా ?

Mr. Speaker —It also happens by accident

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య:—Accidents అయినా ఎన్నోసార్లు జరిగితే అలవాటు అయిపోతుంది తమ దృష్టికి ఒక పాయింటు తీసుకువస్తున్నాను. వారు ఎవరిని విచారణ చేస్తారండి.

Mr Speaker —That may be with the hon Member but not with me

Sri Vavilala Gopalakrishnayya —In the absence of proper information and explanation and recort books, we have to call for further information at every stage from the staff. When the concerned staff has resigned or is dismissed or transferred the new person is in the post. He is not in a position to explain the correct nature of the transaction At every stage we have to counter difficulties and even small items have taken a long time to settle ఏమైనా ఇబ్బంది వస్తే రిజిగ్నేషన్ ఇస్తారు. లేకపోతే డిస్మిస్ చేస్తారు, transfer చేస్తారు. ఎవరికి ఇచ్చారో వారు fictitious, ఆ మనుష్యులు లేరు. సెక్రటరీ రిజిగ్నేషన్ ఇచ్చాడు, కాగితాలు ఇవ్వలేదు మాకు ఇచ్చినవి ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ బోర్డు accounts కావు. హైదరాబాదు ఖాదీబోర్డువే ఇచ్చారు. ఇంతవరకు ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డుకు సంబంధించినవే అనుకున్నాను, ఇవి హైదరాబాదు ఖాదీబోర్డుకు సంబంధించినవి.

Mr. Speaker .What has the hon Minister got to say

Dr M Chenna Reddy —What he has added is only additional points, how that should be done, whether that particular member of the staff is present or has retired or has been dismissed It is a matter which I cannot straightaway say Under the rules, whatever that is possible ————After all there are certain irregularities will be done. On that point there is doubt and dispute How those irregularities have to be dealt with and how they should be examined, how the responsibility has to be fixed, can be possibly fixed is a matter which has to be examined indetail I may add the Estimates Committee of this House is already in possession of the subject Last year a few months back I saw some of the officers were preparing to appear before the Estimates Committee and in that way I think that report of the Estimates Committee would be very helpful and it might help the Government to take further action We can wait That report might help us in solving the problem

మిస్టర్ స్పీకర్ :—హైదరాబాదు ఖాదీబోర్డు, ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు విషయం.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —ఖాదీబోర్డు ఇదివరకు హైదరాబాదులో ఉన్నది, ఆంధ్ర ఏరియాలో మరొక రకంగా పనిజరిగేది, ఒక Act ప్రకారం integrate అయి ఆంధ్రప్రదేశ్ ఖాదీబోర్డు statutory body గా ఏర్పాటైనది, వావిలాలగోపాలకృష్ణయ్యగారు చెప్పినది కరక్టే, హైదరాబాదు ఖాదీబోర్డు accounts submit చేయబడ్డాయి

శ్రీ కె. రాజమల్లు (చెన్నూరు) —Khadi and village Industries Board క్రింద మనకు కనిపించే industries ఖాదీ ఒక్కటే. దంపుడు బియ్యంవంటివి వున్నా ఏమీ లాభంలేకపోతున్నది. ఖాదీ ఉత్పత్తి ఒక్కటి మాత్రం ఉంచి మిగతా వాటికి loans ఇవ్వడం మానివేయడానికి ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఇది కూడా ఆలోచించవలసిన విషయమే, ఖాదీబోర్డు భవిష్యత్తు ఏ విధంగా ఉండాలనేది ఆలోచనలు చేస్తున్నారు. ఖాదీ కమిషన్ అధ్యక్షులు శ్రీ ధేబర్ భాయిగారు హైదరాబాదునకు 17, 18 తారీఖులలో దయచేస్తున్నారు, అప్పుడు ముఖ్యమంత్రిగారితోను నాతోను ఖాదీబోర్డు వారితోను చర్చలు జరుపుదామని కార్యక్రమం పెట్టుకున్నారు, అపుడు చర్చించిన తరువాత ఏమి మార్పులు చేస్తామో చెప్పగలము

శ్రీ పి. సుబ్బయ్య ·—1958-59 statement ప్రకారం hand pounded rice కు ఇచ్చింది రు. 79,487 లు, దానికి కమిషన్ రు. 10,329 లు, ఇట్లా కమిషన్ ఇస్తూంటే ఆరు సంవత్సరాలలో మొత్తం amount write off చేయవలసిన పరిస్థితి ఉంది, 90% కేసులలో అక్కడ ఉండవు, ప్రభుత్వం ఆలోచించి run అవుతుంటే వాటికి ఇచ్చి మిగతా వాటికి లేకుండాచేసి తదితరమైన వాటికి వచ్చేట్లు చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఈ item క్రింద నేను ఏమీచెప్పలేను, ఖాదీబోర్డు చేస్తున్నా, పంచాయతీరాజ్ సంస్థలుచేస్తున్నా, క్రొత్తవాటికి ఇచ్చేటప్పుడు జాగ్రత్తగాఇవ్వాలని పాతవాటినుంచి చేపట్టుకోవాలనే ఆలోచనతోనే జరుగుతోంది.

శ్రీ వంకా సత్యనారాయణ .—అధ్యక్షా, మంత్రిగారి సమాధానం చాల చక్కగా సమర్థవంతంగా చెప్పారు ఒక సంవత్సరము నేను ఒక విషయం మంత్రిగారికి వ్రాశాను. ఒకాయన బెల్లం తయారుచేస్తానని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డునుంచి 20 వేలు రూపాయలు తెచ్చుకుని తణుకు తాలూకా కావవరం గ్రామంలో కాబూలీ వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు. Specific cases సంవత్సరం క్రిందట మంత్రిగారి దృష్టికి తెచ్చాను. ఇంతవరకు action తీసుకోలేదు. ఖాదీ బోర్డు మంత్రిగారికి లొంగిపోయిందా, మంత్రిగారు ఖాదీ బోర్డుకి లొంగి పోయారా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి —అధ్యక్షా నేను అంతకోపంగా అనబోయే మాటకాదు నాకు అంతకోపంరాదు. వారు యిచ్చినటువంటి specific case గురించి గవర్నమెంటు ఏమీచేయలేదనడం సరికాదు. తొందరగా జరగలేదంటే అది వేరే విషయం. వారు చెప్పినదానిని దయచేసి ఒక చీటిద్వారా అందజేస్తే నేను వీలయినంతవరకు pursue చేసి సమాచారం అందజేస్తాను

శ్రీ ఎన్. సుబ్బారెడ్డి (బనూడు) —లోన్సు యివ్వడంలో అన్యాయాలు జరుగుతున్నాయని 200 రూపాయలు జీతం యిచ్చి ఆడిటరును పెడితే ఆఫీసు మాదిరిగానే చేస్తున్నారు. దానిని చూసి ప్రజలందరు మమ్ములను తిడతారు. అట్టి పరిస్థితులలో చాలా పరిస్థితులున్నాయి. అవి దృష్టిలోపెట్టుకొని న్యాయం జరిగేటట్లు చూడాలి.

మిస్టర్ స్పీకర్.—సుబ్బారెడ్డిగారు, ఆ పరిస్థితులనుగురించి సలహాచెప్పండి.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —వారు ఏమి చెప్పారోనాకు అర్థంకాలేదు.

శ్రీ టి. పాపారావు (కటకం):—అధ్యక్షా. దేబర్ భాయి వస్తారని మంత్రిగారు చెప్పారు. ఆయన వచ్చినప్పుడు ఖాదీ కమీషను ఖాదీ బోర్డు రెండుగా ఉండడంవల్ల ఉత్పత్తి దెబ్బతింటుంది కాబట్టి ఖాదీ కమీషను ఖాదీ బోర్డులో include చేసి అభివృద్ధి చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —ఇదికూడా చాల సమంజసమైనది. Different agencies ఉన్నాయి. శ్రీకాకుళంలో ఉత్పత్తిఅయే పొన్నూరు ఖాదీ డైరెక్టుగా తీసుకొనిపోతారని చెప్పారు. రెండు agencies ఉండకూడదని వారు చెప్పినదది సరియైన ఆలోచన దేబర్ భాయి వచ్చినప్పుడు వారితో కొంతమంది interest ఉన్న శాసన సభ్యులతో సమావేశం ఏర్పాటుచేసి discuss చేయడానికి వీలవు తుందేమో చూస్తాను I am not giving any assurance

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు ఎప్పుడూ assurance లేకుండా మాట్లాడతారనే నమ్మకం ఉంది.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అది అర్థంచేసుకున్నందుకు చాల సంతోషం. నేను చెప్పిన విధముగా ఒక ప్రత్యేక స్థితిలో మీరందరు యిక్కడ ఆవేశంతో ఉన్నారు కాబట్టి కావలసిన ఏర్పాటు చేస్తున్నామని మంచితనంతో ఒక మాట చెప్పగానే వారు తమ సహజమైన కోపాన్ని ప్రకటిస్తున్నారు.

శ్రీ పి గున్నయ్య :—ఖాదీ బోర్డువారు రకరకాల సొసైటీలు పెట్టడంవల్ల డబ్బు దుర్వినియోగం అవుతోందని అందరికీ తెలుసును. అధ్యక్షా ఉత్పత్తి పెంచడానికి బోర్డు నియమించారు. ప్రతి జిల్లాలో వెయ్యి ఎకరాలు ప్రత్తి పండించడానికి ఆ రైతులకు కొంత బహుమతులు యివ్వడానికి రైతులకు ఉత్సాహం యివ్వడానికి ఖాదీ బోర్డు ద్వారా ప్రభుత్వం ఏమయినా ప్రయత్నం చేస్తారా ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :—ఇప్పుడు ఖాదీ బోర్డుకి ఉండే రూల్సు objectives దృష్టిలో పెట్టుకొని ఆరకంగా చేయడానికి యిబ్బంది ఉండదు. వారు అట్లా చేస్తున్నారు

శ్రీ కె. రాజమల్లు :—దంపుడు బియ్యానికిచ్చే loan బందు చేయడానికి ప్రభుత్వం ఆలోచిస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —నేను పోయిన ప్రశ్న సందర్భంలో చెప్పాను ఈ అభిప్రాయం మేము ఖాదీ బోర్డు వారికి చెబుతాం. వారు కూడా ఖాదీ కమిషనుకి వ్రాసుకుంటారనుకుంటాను.

శ్రీ వి. రామారావు (చేవెళ్ల) :—ఖాదీ బోర్డు వారు లెదర్ సొసైటీలకు యిచ్చేది చాల తక్కువగా ఉంది. మోడల్ లెదర్ బోర్డును ప్రభుత్వం నిర్మించారు దానిని చేపట్టడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తారా?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఒక unified agency క్రింద యిచ్చే పద్ధతి గురించి ఆలోచన చేసేటప్పుడు ఈ ప్రశ్న వస్తుంది.

శ్రీ టి. పాపారావు :—అధ్యక్షా, సన్న ప్రత్తి ఉత్పత్తికి శ్రీకాకుళం కొండ ప్రత్తి చాలా ముఖ్యం. అక్కడ కొండ ప్రత్తి గింజల ఉత్పత్తి చాల తక్కువ ఉంది. కృష్ణా జిల్లా నుండి గుంటూరు జిల్లా నుండి తెచ్చిన ప్రత్తివల్ల నూలు fine గా రావడం లేదు. వేగంగా మెత్తపడి చిరుగుతున్నాయి. అందువల్ల ప్రభుత్వం కొంత సబ్సిడి యిచ్చి దంపుడు బియ్యమునకు యిచ్చిన దానిలో నుంచయినా యిచ్చి కొండ ప్రత్తి ఉత్పత్తి చేయడానికి ప్రయత్నంచేస్తారా.

డాక్టర్ ఎం చెన్నారెడ్డి :—అధ్యక్షా, ప్రత్యేకమైన ఒక authority కూర్చొని ఎక్కడ పండుతాయని చూడాలి అది ఖాదీ బోర్డుకి పెట్టడం మంచిది గాదు. Agriculture Department చేస్తే బాగుంటుంది. వారి సలహో Agriculture Department కి పంపిస్తాను.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (మైదారం) :—మంత్రిగారి ధోరణి చూస్తే ముఖ్య సూత్రాలను మరచిపోతున్నారు. అవకతవకలు జరిగితే సరిచేయాలి గాని అసలు స్కీమునే abolish చేస్తామనడం సరికాదు. దంపుడు బియ్యానికి స్వస్తి చెబుతామనడం సరియైన పద్ధతికాదు. ముఖరర్ విచారణ చేస్తారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—అధ్యక్షా, దంపుడు బియ్యం, మంచివి కావని చెప్పేమాట కాదు. లోన్సు యిచ్చే సిస్టం వల్ల జరిగిన సంగతులు అక్కడక్కడ రెండు మూడు తెలవిచ్చారు. Coordination గాని control గాని లేకపోవడం వల్ల అక్కడ దంపుడు లేదు, బియ్యంలేవు, మనుష్యులులేరు. ఆపద్ధతి లేకుండా చేయాలని ప్రభుత్వం ప్రయత్నం.

HANDLOOM WEAVERS COLONY IN MULUGU TOWN

408—

* 917 (1929) Q —*Sri K Raghavulu* (Put by Sri A Sarveshwar Rao) —Will the hon Minister for Finance be pleased to state

(*a*) whether it is a fact that the houses constructed by the Government, for Handloom Weavers Colony in Mulugu town, Mulug taluk, Warangal district during 1959-60 have collapsed;

(*b*) if so, the number of houses constructed together with the amount of expenditure incurred therefor, and

(*c*) the name of the contractor who constructed the said houses ?

*Dr M Chenna Reddy* —(*a*) & (*b*) Of the 50 houses constructed at a cost of R 1,72,797-50 the roofs of 17 houses having A C. sheet were blown off and broken into pieces.

(*c*) 40 houses by Shri D Ratnam and 10 houses by Shri A Chandraiah

శ్రీ ఎం రామగోపాలరెడ్డి :—Construction లో ఉండే defect వల్ల ఎగిరి పోయిందా గాలి రావడం వల్ల ఎగిరి పోయిందా ?

మిస్టర్ స్పీకర్ :—కంట్రాక్టర్ల defect.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —Defect ఏమీకాదు. General గా గాలి తుఫాను రావడం వల్ల ఎగిరిపోయాయి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు ·—అధ్యక్షా, ఈ houses occupy చేశారా; మనుష్యులుండగానే కప్పులు ఎగిరి పోయాయా! రిపేరు చేయడానికి చర్య తీసుకుంటారా !

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—ఇవన్నీ occupy అయినాయి. గాలివల్ల రేకులు ఎగిరిపోవడం జరిగింది దాని repairs కొరకు a sum of Rs 3,500 యితర funds నుంచి divert చేయడానికి పర్మిషను యివ్వబడింది.

శ్రీ ఎ రామచంద్రారెడ్డి —ప్రభుత్వయాజమాన్యాన కడుతున్న కాలనీ అన్నిటికి ఇదే గతి పడుతున్నది. భువనగిరి తాలూకా పోచంపల్లి గ్రామంలోను గజ్వేలులోను ఇదేగతి పట్టింది. కంట్రాక్టర్లుకు ఆఫీసర్లు కట్టబెట్టినందువల్ల యిది జరిగిందని భావించవచ్చా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి —అధ్యక్షా, ఒక లక్షా ఎనభై అయిదు వేల రూపాయలతో కడితే మామూలు తుఫాను గాలివల్ల కొద్ది రేకులు మాత్రమే ఎగిరిపోతే ఇల్లి ఎక్కడెక్కడ ఏమి ఉందో చెప్పలేము గాని జనరల్‌గా sweeping గా చెప్పడం భావ్యం కాదని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎ సర్వేశ్వరరావు — వారు రిపేమెంట్ చేయనందువల్ల, లేక కెపాసిటి సరిగా లేనందువల్ల ఈ స్కీమును తీసువేస్తున్నట్లు అర్థం చేసుకోవాలా? రిపేమెంట్ - ఇవన్నీ చూసే కదా మనం ఇచ్చేది. అటువంటప్పుడు వారికి షెల్టర్ క్రియేట్ చేయాలి తక్కువ ఖర్చుతో కలుగచేయాలనే ఉద్దేశం వున్నప్పుడు ఈ స్కీను ఎత్తివేయుటానికి కారణం ఏమిటి ?

డాక్టర్ ఎం చెన్నారెడ్డి — వీవర్స్‌కు హెల్ప్‌ఫుల్‌గా వుండటానికి ఇప్పుడు వుండే స్కీము - two-thirds is loan and one third is grant Two-third loan is charged at 4 1/2 percent , Instead of giving as grant, they are giving as loans. దానివల్ల 25 సంవత్సరాలలో రిటరన్ చేయాలంటే 15 రూపాయలనుండి 18 రూపాయల వరకు అవుతుంది. అంతేకాదు, కన్‌స్ట్రక్షన్‌కు, దానితోపాటు బావికికాని, డ్రెయిన్‌కు కాని, ఇతర ఎక్విప్‌మెంట్స్‌కు కాని ఇన్‌స్టెడ్ ఆఫ్ గివింగ్ గ్రాంట్ దె ఆర్ గివింగ్ యీాజ్ ఎ లోన్, ఆలండియా హాండ్‌లూమ్ బోర్డుకు నెలకు 50 రూపాయలు సంపాదించుకొనే చేనేత కార్మికుడు నెలకు 15, 18 రూపాయలు ఇవ్వలేడు కనుక మోడ్ ఆఫ్ ఇన్‌స్టాల్‌మెంట్స్ 30 సంవత్సరాలు పెట్టాలని, మిగిలిన ఎమినిటీస్‌కు instead of treating it as a loan treat it as a grant అని కూడ మేము చెప్పాము. The State Government has issued orders The loan has to be recovered and recoveries, as you know, Sir, involve and imply several difficulties.

## Co-operative Weavers Housing Colony Project

409—

*1185 (5699) Q *Sri A. Sarveswara Rao* —Will the hon. Minister for Finance be pleased to state

(*a*) whether the Evaluation Committee had urged the Government to defer the execution of the Co-operative Weavers Housing Colony Projects as some lapses had been noticed ; and

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి — అధ్యక్షా, వారి ఉపన్యాసాన్ని బట్టి తెలుస్తోంది. ఎట్లా ఒకదృక్పథం తీసికొని వారు ప్లీడరుగా వాదించడానికి ప్రయత్నం చేశారో తెలుస్తున్నది, ఎవరో ప్రజలు వస్తున్నారని తుపాకులను పారవేసి పారిపోయేంతటి పిచ్చివాణ్ణి నేను ఎక్కడా చూడలేదు. ఎవరో అక్కడ ప్రజలు వస్తున్నారంటే ముందే తుపాకులు పారవేసేవాణ్ణి యింతవరకు ఎక్కడా చూడలేదు. apart from police తరువాత వాళ్లు కొట్టారు, వీళ్ళు కొట్టారు అనేవి మామూలుగావచ్చే allegations అనుకోండి ఏమైనప్పటికి వారు చెప్పింది అంతా యేమాత్రం ఒప్పుకోడానికి వీలులేదు. Magisterial enquiry జరుగుతోంది Magisterial enquiry జరిగిన తరువాత నాకు అనుమానం వచ్చికాని లేకపోతే సరియైనటువంటి విచారణజరుగలేదనికాని ఏదైనా తోచినప్పుడు next step ఆలోచించడమే తప్ప యింకొకటిలేదు ఏదో take-upలో కొట్టారని వారిని కొట్టారని, వీరిని కొట్టారని తమకు యిప్పుడు చదివాను తరువాత tress-pass జరిగింది వారు disperse చేసిపొమ్మంటే చేయవచ్చు కదా Rights వుంటే fight చేసుకోమనండి Court లో fight చేసుకోమనండి మాకు ఏమి ఆక్షేపణలేదు అందుకని చెప్పి taking the law into their own hands మంచిదికాదు. Aggressive గా పోయి అట్లా చేయడం మంచిదికాదని వారుకూడా సలహాయిస్తే మంచిది. Magisterial enquiry is going on, Sir

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :— ఇక్కడ magisterial enquiry అని చెపుతున్నారు. ఇవన్నీ చేశామోలేదో అనేటువంటి వివాదం వుంది. మేము అంతా ఏదో ప్లీడరులాగా వాదిస్తున్నాం అంటున్నారు. ఏదైనా judicial enquiry వేసినట్లయితే నిజానిజాలు బయటికి వస్తాయికూడా. Why do not you accept the judicial enquiry, Sir?

*Mr Speaker* —Enquiry by S.D.M is going on, i e, Sub-Divisional Magistrate, because there is police firing. After the report of the SDM is received the Chief Minister says he will consider whether any other judicial enquiry will be necessary. That is what he is saying. Now enquiry by SDM is going on.

శ్రీ వంకా సత్యనారాయణ :— అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ఏదో మొత్తం burden అంతా మామీద వేయడానికి ప్రయత్నం చేశారు. ఒక విషయం మాత్రం వారు సమాధానం చెప్పవలసి వుంటుంది. Police వారికి అక్కడ Law and order maintain చేయడం కోసం Magistrate court order గాని civil court order గాని అక్కడ వారిని కాపలాకాసి ఎవ్వరిని పోనివ్వ వద్దని యివ్వడం జరిగింది. అలా యివ్వకుండా తమంతతాముగానే (ముఖ్యమంత్రిగారు వెళ్ళిచూస్తే రోడ్డు form అయివుంది) అటువంటప్పుడు ఆ రోడ్డు పై పోయేవాళ్ళను కాపలాకాసేందుకు ఎటువంటి అధికారాలు వున్నాయి? ఎవరు అసలు రోడ్డుకాపాలా కాసేందుకు బాధ్యత, గవర్నమెంటు వారికి అధికారం వుందా అని నేను అడుగుతున్నాను.

*Sri K Brahmananda Reddy* :— I am not submitting myself to any cross-examinations, Sir, but I would like to say also here . ఏదో land dispute సంగతిగాని, పార్టీల సంగతిగాని నేను చెప్పలేదు ఎవరికి హక్కువుందో, ఎవరికి లేదో అది వేరే విషయం. When there is apprehension to breach of peace, naturally police will have to go there and help to establish peace and when people came there threatening with axes and all that, they said "You disperse, it is your duty to disperse"

శ్రీ ఎన్ ప్రసాదరావు :—ముఖ్యమంత్రిగారు breach of peace వుంది కాబట్టి police intervene అయిందంటున్నారు. రెండు పార్టీలు వున్నప్పుడు breach of peace అనే issue వస్తుంది. అక్కడ గ్రామస్తులు, దారినపోయేవారు వున్నారు. వారిని police వారు ఒక పార్టీగా వ్యవహరించి police వారు కూడా ఒక పార్టీగా మారిపోవడంవల్ల వచ్చిన breach of peace తప్ప రెండు పార్టీలు ఘర్షణ పడినందువల్ల వచ్చిన breach of peace కాదు. ఏదైనా కమ్యూనిస్టు పార్టీమీద వారు ఏదో indirect గా అంటున్నారు కాబట్టి సమస్య వచ్చింది. వారిని అడిగేది ఏమిటి అంటే యిప్పుడు police custody లో వున్నటువంటివారిని కనీసం ఆ గ్రామంలో ప్రశాంత పరిస్థితి నెలకొల్పాలని.

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :— యిందాకనే చెప్పాకదండి. పోలీసులు custody లో వున్నవారిని కొడుతున్నారు అన్నమాట ఒప్పుకోవడం లేదని

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—మంత్రిగారు ఒప్పుకోకపోయినా వారు మాత్రం కొడుతున్నారు.

శ్రీ వి విశ్వేశ్వరరావు :— ముఖ్యమంత్రిగారు యీ ప్రకటన చదివిన తరువాత oral గా ఒక మాట చెప్పారు. ధర్మసాగరం విషయంలో ఈ విషయం ప్రస్తావనచేసి stringent action తీసికోవాలని చెప్పారు. వారిని కోరేది ఒకటే. యిటువంటి ప్రకటన చేసేముందు ఎందుకు judicial enquiry చేయించి యిటువంటి వాటిని ప్రభుత్వం ఆలోచించడానికి ప్రభుత్వం పూనుకోకుండా ఎవరో పంపినటువంటి report పై ఆధారపడి ఒక నిర్ణయానికి వస్తారా అని అడుగుతున్నాను.

### re : SITUATION IN NARSAPUR TALUQ ON ACCOUNT OF LEFT COMMUNISTS RAID

శ్రీ పి. శేషావతారం (నర్సాపురం) :—అధ్యక్ష మహాశయా! అతివాద కమ్యూనిస్టులు అనేవారు మారుమూల ప్రాంతాలలో శాంతి భద్రతలకు, వ్యవసాయ పనులకు కూడా మిక్కిలి అభ్యంతరకరంగానూ, అక్కడ వున్నటువంటి ప్రజల ప్రాణాలకు నష్టకరంగానూ ఏ విధంగా ప్రవర్తిస్తున్నారో పశ్చిమ గోదావరి జిల్లాలో నర్సాపురం తాలూకా ఉప్పుటేరు ప్రాంతంలో మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారు G. O. Ms No 936 dated 1-4-1965 క్రింద 256 ఎకరాలు Vempa Agricultural labour farming society కి ఫలవృక్షాలు, తోటలు, వరి ధాన్యం పండించడానికి వారికి lease యిచ్చారు. తద్రీత్యా

వారు Reserve Forest అయి వుండడంవల్ల Forest department వారు వారికి 28-5-65వ తేదీన వారికి land కొలిచి ఒప్పగించారు దాన్ని వారు గట్లు వేసుకొని బాగు చేసుకొనేటటువంటి సమయంలో 11-6-65వ తేదీ ఉదయం 8-30 గంటలకు 200 మంది స్నేహితులతో వెంప గ్రామంలో వున్నటువంటి పెన్మెత్స కృష్ణంరాజు పోడూరి నారాయణరాజు, కలిదిండి కృష్ణంరాజు, గుబ్బల కృష్ణ వగైరా Left Communist group కు చెందిన leaders యొక్క నాయకత్వాన ఈ 200 మంది కత్తులు కటారులు తీసుకొని వ్యవసాయంచేసే ప్రాంతానికి వెళ్ళి వాళ్ళు వేసుకున్నటువంటి పాకలు, వ్యవసాయపనిముట్లు చిందరవందరచేసి నిర్మించుకొన్నగట్లు అన్ని పాడుచేసి వెంటపోగులు పెట్టి కమ్యూనిష్టుపార్టీ జిందాబాద్ అనేటటువంటి నినాదానాలుచేస్తూ వారందరిని ఈమాటు పొలిమేరల్లో కనుపిస్తే చంపుతాము, నరుకుతామని బెదరించి తరువాత ఒకగంటవరకు హడావిడిచేసి వెళ్ళిపోయారు. ఆ వెనువెంటనే ఆ Society కి president అయినటువంటి పెన్మెత్స సోమరాజు అనేటటువంటి ఆయన ప్రభుత్వానికి, Forest Department వారికి, Police Department వారికి petitions పెట్టుకున్నారు, కాబట్టి Police Department ద్వారా ఎట్టి action జరుగలేదు Forest Department వారు మాత్రంవచ్చి, ఆ భూములలో ప్రవేశించినటువంటివారిని enquiry చేసి వారందరి దగ్గరనుంచి పూచీకత్తులు మాత్రం తీసికొని Forest Department వారు వూరుకున్నారు. ఇది ఇలావుండగా మళ్ళీ మొన్న 2-8-65 వ తేదీన మధ్యాహ్నం 3-30 గంటలకు మళ్ళీ 200 మంది కమ్యూనిష్టుల నాయకత్వాన కత్తులు, కటారాలు తీసికొనివచ్చారు. నిజంగా ఆ ప్రాంతంలో చాలాప్రాంతాలకు ఊడ్పులుకాలేదు. అలాంటిసమయంలో ఊడ్పులు చేసుకుందామని ట్రాక్టర్లు పెట్టి భూములను చదునుచేసుకొని దమ్ముచేసికొని ఆకు వేసుకొనేటటువంటి సమయంలో వీళ్ళు దాడిచేయడం జరిగింది. దాడిచేసి అక్కడవున్నటువంటి గడ్డపారలు వగైరా అన్నికూడా సేకరణచేసారు వాళ్లు పాకలు వేసుకొని మకాం వున్నటువంటివారి పప్పు ఉప్పు తినుబండారాలు అన్నీ తీసివేసికొన్నారు. అంతేకాకుండా ఆ సంఘంయొక్క అధ్యక్షుని ఒంగోపెట్టి పీకమీద కత్తి పెట్టి చంపేస్తామని బెదరించారు ఆ చుట్టుప్రక్కలవాళ్ళు అంతా వాళ్ళను బ్రతిమాలడంవల్ల మళ్ళీ దయిదలచి వదలిపెట్టారు. మళ్ళీ కానేపువున్నాక బుద్ధిపుట్టి అతన్ని చంపటానికి ప్రయత్నంచేశారు ఆ విధంగా మూడుసార్లు చేశారు. చివరకు వాళ్ళదగ్గర వున్నటువంటి 750 రూపాయల రొఖ్ఖం తీసుకున్నారు. వీరందరినికూడా ఈసారి పొలిమేరల్లో కన్పిస్తే చంపుతామని చెప్పి బెదరించారు అంతేకాకుండా కమ్యూనిష్టుపార్టీ జిందాబాద్ అని నినాదాలు చేసుకుంటూ మొత్తం 2 గంటలకాలం పాకలు పీకేసి గొడవచేసి వెళ్లిపోయారు. ఈ రకంగా ఈ అడవిప్రాంతంలో, ఈ reserve forest లో కమ్యూనిష్టులు వారికి సంబంధించిన భూమి, ప్రభుత్వభూమి, అది ఫలవృక్షాలు పెంచడంకోసం అని యిచ్చినటువంటి భూమిమీద యిట్టి దండయాత్ర చేయడానికి ఎట్టి కారణంకూడా కనిపించదు; ఇది కేవలం ఆ భూములన్నికూడా తాము ఆక్రమించుకొని,

అక్కడ Law and order వారిచేతుల్లో పెట్టుకొని, అక్కడ వున్నవాళ్ళందరినీ తరిమివేసి, un-authorised గా ఆక్రమిద్దామన్న సంకల్పం మాత్రం యిందులో కనిపిస్తున్నది. ఇటువంటి చర్యలను ప్రభుత్వం వెంటనే అరికట్టవలసిందనీ ఇటువంటి మారుమూల ప్రాంతంలో వాళ్ళుచేసే చర్యలన్నిటినీకూడా ప్రత్యేకంగా కనిపెట్టవలసిందని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను

*The Minister for Home (Sri Mir Ahmed Ali Khan)*:—The Vempa Agricultural Labour Farming Society was assigned 250 acres of forest land in G O 936 dated 1st April 1965 by the Forest Department and was handed over to the said Society on 12th May 1965 On 11th June 1965, when the members of the society started putting bunds in the assigned land, some villagers of Vempa and Ko...ppa under the leadership of Sri Penmatcha Krishnam Raju, a member of the left-ist communist party objected A petition was submitted in this regard by the Society to the Forest Department and Police The Forest Deputy Ranger of Lakshmipuram visited the place and took security bonds from the persons concerned against further trouble Deputy Superintendent of Police, Narsapuram received a petition from the President of the Society on 4th August 1965 that on 2nd August 1956 about three hundred persons under the leadership of Sri V Krishnam Raju and Sri Dharma Rao had trespassed into the land of the society, pulled down thatched sheds, threatened the members of the society and attempted to stab the President of the society On instructions from the Deputy Superintendent of Police, the Circle Inspector Narsapur immediately visited the scene of occurrence the same day As no report was received at Police Station direct from the party, the Circle Inspector got a case registered in Crime No 57/1965 under Section 147 and 420 I P C, at Police Station Mogalturu on the basis of the petition, and continued personal investigation A party of one Head Constable and five police constables was posted at the place of occurrence to prevent further trouble The Society members are now carrying on their agricultural operations without any hindrance 9 accused have been arrested so far and efforts are being made to arrest Sri Krishnam Raju and Dharma Rao and others None of the members of the society received injuries 3 temporary huts of the society are reported to have been pulldown by the accused Two of the accused holding knives in their hands are reported to have threatened the President of the Society that they would murder him if he were to continue the agricultural operations One of them Sri Badam Krishnamurthy has been arrested and efforts are afoot to identify the other Most of the society members who are present at the scene are outsiders and strangers to the accused Hence, there is difficulty in establishing the identity of the accused

శ్రీ పి. శేషావతారం:—ఆదాడి చేసినటువంటి కమ్యూనిస్టు లీడర్సు ఎవరూ కూడా యింతవరకూ పట్టుబడలేదని ప్రభుత్వానికి తెలుసా?

*Mr. Speaker:*—His information is otherwise: he says nine of them have been arrested. That's what he read out.

శ్రీ పి. శేషావతారం —దీంట్లో లీడర్సు ఎవరూకూడా లేరు

*Sri Mir Ahmed Ali Khan.*—9 accused have been arrested.

శ్రీ ఎల్. లక్ష్మణదాసు:—(పాతపట్నం) ఆలీడింగ్ పర్సన్సు పేర్లు మంత్రి గారు చదివారు కదా అందులో ఆరెస్టు అయినవారు ఒక్కరుఅయినా వున్నారా అని అడుగుతున్నారు

*Mr. Speaker* —The leading person is still to be arrested. If I heard him correctly, Krishnamraju is still to be arrested

re STEEP FALL IN THE PRICES OF JAGGERY.

శ్రీ పి. రాజగోపాల నాయుడు:—అధ్యక్షా, బెల్లం ఉత్పత్తి చేస్తున్న చెరకు పండించే రైతులయెడల ఈ ప్రభుత్వం ఏవిధంగా బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తున్నదో తెలియజేయడానికి నేను ఈ motion తీసుకొని వచ్చాను. ఎరువులు చాలా హెచ్చువెల పెట్టుకొని వాటిపై ఎంతో invest చేసి పెట్టుబడిపెట్టి చెరుకును పండించారు రైతులంతా. ఆ తరువాత కొంత ధర హెచ్చుగా వుందని కంట్రోలు పెట్టారు ఎందుకు కంట్రోలు పెట్టినారు అని మేము అడిగాము. చాలా హెచ్చుగా ధరలు పెరుగుతున్నాయి కనుకనూ, సెంట్రల్ గవర్నమెంటు ఆ విధంగా నిర్బంధంగా పెట్టమంది కాబట్టి పెట్టవలసి వచ్చిందని చెప్పారు. ఆనాడే మేము అడిగినాము-ధరలు కనుక పడిపోయి నట్లయితే ఆ ధరలు నిలబెట్టడానికి ఏ కార్యక్రమం మీ దగ్గరవుంది అని అడిగి నాము. Minimum Prices మీరు fix up చేశారా? వాటిని నిలబెట్టడానికి వీలు ఏమైనా వున్నదా అనికూడా అడిగినాము దాన్ని గురించి ప్రయత్నం చేస్తాము అని చెప్పినారు మళ్ళీ యిప్పుడు ఈ ధరలు పడిపోతున్నాయి అంటే ఆహారశాఖా మంత్రిగారు—50 వేల ఎకరాలు ఎక్కువగా ఈసారి వేసినారు కనుక ధరలు పడిపోతున్నాయి, దానికి మేము ఏమి చేసేది, ఎవరు ఎక్కువగా వేయమన్నారు? అని అన్నారు ఇది బాధ్యతా రహిత్యం అని నేనంటాను. ఎందుచేతనంటే ఒక వైపున మన దేశంలో sugarcane ఎక్కువగా పండించాలని ప్రభుత్వమే ప్రోత్సహిస్తూ, పండించే వారికి ఎరువులు కూడా subsidy యిస్తూ— ఆ విధంగా చేస్తూవుండి, ప్రభుత్వమే ఎక్కువగా వేయమని పోత్సహించి, యిప్పుడు ధరలు పడిపోయినాయి, మేము ఏమి చేసేది అంటే ఏమైనా అర్థం వుందా? Minimum prices fix up చేసే ప్రభుత్వానికి maximum price fix up చేసే అవసరం లేదా?

(*Mr. Deputy Speaker in the Chair*)

రాష్ట్రప్రభుత్వంవారు మేమేమి చేసేది అని అనవచ్చు. కాని సెంట్రలు గవర్నమెంటు ఆర్డర్సును డిటోగా obey చేసేటటువంటి రాష్ట్రప్రభుత్వం Central Government కు ఈ విధంగా minimum prices కూడా fix up చేయాలి. బెల్లం ఉత్పత్తి చేసే రైతులు అంతా చాలా కష్టపడుతున్నారు అని చెప్పవలసిన అవసరం లేదా? అంతేకాదు. సెంట్రల్ గవర్నమెంటు export committee for commodities అనిచెప్పి కొన్ని commodities దానిలో include చేసింది. ఏ commodities నైతే export చేయడానికి నిర్ణయించిందో అందులో చెక్కెర లేనేలేదు. ఇదివరకు మనదేశంనుంచి చాలా దేశాలకు చెక్కెర వెడుతూ వుండేది.

హాంగ్ కాంగ్ కుకూడా వుండేది కాని ఆ exports ఏమైనాయో మనకు తెలియదు. అందుచేత ఎగుమతులను ప్రోత్సహించేదానికి ఏ కమిటీ అయితే ఏర్పడిందో దానిలో ఈ చెక్కెర include చేయబడనప్పుడు మన ఆహారశాఖా మంత్రిగారు తప్పనిసరిగా కమిటీలో దాన్ని include చేయాలని పట్టుపడవలసిన అవసరం వుండింది. కాని ఆయన ఏమీచేయలేకపోయివారు. ఇప్పుడు ధరలు పడిపోతున్నాయి 10 కిలోలు 10 రూపాయలు అమ్ముతుండేటువంటి ధర, ఈ నాడు రెండురూపాయలుకూడా అమ్మడంలేదు ఈ విధంగా పరిస్థితులు తయారైనప్పుడు దీన్ని గురించి చాలా తీవ్రంగా ఆలోచించవలసిన అవసరం వుంది దీన్నిగురించి మీరిప్పుడేదోచెప్పారు—'మేము correspond చేస్తున్నాము' అని. మీరు correspond చేసేటప్పటికి రైతులదగ్గరవున్న బెల్లంకాస్తా వ్యాపారస్థులదగ్గరకు వెళ్ళిపోతుంది. ఆ తరువాత మీరుచేసి మాత్రం ప్రయోజనం ఏమిటి ? ఆహారశాఖా మంత్రిగారు మీరువుండి—ఎన్ని ఎకరాలు ఈ సారి హెచ్చుగా వేస్తున్నారు అనేది సోయింగు సీజనులోనే, ఒకటి రెండు నెలలోనే మీకు తెలసివుండాలి 50 వేల ఎకరాలు ఎక్కువగా వేయబోతున్నారు రైతులు, అందువల్ల ధరలు పడిపోతాయేమో, ధరలు హెచ్చినపుడు మనం కంట్రోలు పెడితిమి, ధరలు తగ్గిపోయినప్పుడు వాళ్ళకు మనం సహాయం చేయవలసి వస్తుందేమో అని, దానికి సంబంధించిన చర్యలన్నీ తీసుకోవలసి వస్తుందేమో అని దీనికి సంబంధించిన చర్యలన్నీ తీసుకోవలసిన అవసరం వుండె. దీన్ని గురించి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా విచారకరమైన విషయం. ఇప్పటికైనా సరే సెంట్రలు గవర్నమెంటుకు చెప్పి మినిమమ్ ప్రైజెస్ fix-up చేయాలి అసలు యీ చెరకు పండించే రైతులు ఎవరు? వీరు చెరకు ఎక్కడ పండిస్తున్నారు. Profit motive తో పండిస్తున్నారు అని ఎవరైనా అనవచ్చు కాని నేను చెబుతున్నాను- ఈ ఆంధ్ర దేశంలో చెరకు పండించే రైతులు అంతాకూడా అసలు నీరులేక, వేరే పైరు వేసేదానికి వీలులేక మాత్రమే వారు వేస్తున్నారు. చిత్తూరు జిల్లా తీసుకోండి, అనంతపురం జిల్లాలో హిందూపూర్ తీసుకోండి, లేకపోతే శ్రీకాకుళం, విశాఖజిల్లాలు తీసుకోండి. ఎక్కడైతే నీరు చాలకుండా వున్నదో, చెరువుల్లో నీరు చాలకుండా వుందో, ప్రాజెక్టులు లేకుండా వున్నవో వర్షాకాలం అంతా పోయి కరువు పరిస్థితులు ఏర్పడి ధాన్యం ఉత్పత్తి చేసేదానికి వీలులేకుండా వున్నదో అక్కడ మాత్రమే చెరకు వేయవలసిన అవసరం ఏర్పడుతున్నది. ఇలాంటి స్థితిలో దీన్ని discourage చేసినట్లయితే తప్పనిసరిగా రైతాంగం అంతాకూడా దెబ్బతింటుంది. అందువల్ల దీనికి మంత్రిగారు చాలా తీవ్రంగా ఆలోచన చేయాలి. వెనువెంటనే ఏదైనా ప్రయత్నం చేయకపోతే రైతాంగం దెబ్బ తింటుంది. Export చేసే Commodities లో కూడా ఈ చెక్కెరను చేర్పించి వెనువెంటనే కేంద్ర ప్రభుత్వం ద్వారా పొగాకుకు ఏవిధంగా అయితే delegation వంపుతున్నారో అదే విధంగా- ఈ చెక్కెరకు కూడా delegation పంపించేటట్టు ప్రయత్నం చేసి ఏ ఏ దేశాలలో మన చెక్కెర

విక్రయించేదానికి వీలున్నదో ఆయా దేశాలలో ప్రత్యేకమైన ప్రయత్నం చేయాలని నేను కోరుతున్నాను.

వ్యవసాయ శాఖా మంత్రి (శ్రీ ఏ. బలరామిరెడ్డి).— అధ్యక్షా, చెరకు ఉత్పత్తిదారుల యెడల ప్రభుత్వం బాధ్యతా రహితంగా ప్రవర్తించింది అని చెప్పడం న్యాయమైన విషయంకాదు 'ఎక్కువగా ఉత్పత్తి చేసేదానికి ప్రోత్సహిస్తున్నారు' అన్నారు ధరలు పడిపోయినప్పుడు 'మీరంతా చెరకు పండించండి' అని ఏ ప్రభుత్వమూ చెప్పదు. అనేక ప్రాంతాల్లో - మంచి quality బెల్లం రానటువంటిచోట్ల చెరకు వేయవద్దని మన Augr culture Departm nt చెప్పింది. అందువల్ల ఎక్కడపడితే అక్కడ...........

శ్రీ పి. రాజగోపాలనాయుడు.— చెరకు ఉత్పత్తి చేసేదానికి ఎరువులకు subsidy యిస్తున్నారా, లేదా?

శ్రీ ఏ. బలరామరెడ్డి — లేదండి. సబ్సిడీ అనేది లేదు ఎక్కడ ఎవరికి యిచ్చినారో చెప్పండి.

శ్రీ పి. రాజగోపాలనాయుడు — మా గ్రామంలో యిచ్చారు.

శ్రీ ఎ బలరామిరెడ్డి.—మరి ఎక్కడ ఇచ్చినారో చెప్పమనండి. దయచేసి (interruption) let me compl.te. Subsı ly ఇవ్వలేదు Sugar factories కు ఇచ్చినవాటికి ఎరువులకు ఏదో interest కు concession ఇచ్చినాము. మరి అక్కడ హెచ్చుగా factory area లో ఉత్పత్తి చేయవలసినటువంటి సరుకుకు మేము అక్కడ కొంత concession తో వారికి ఎరువు ఇవ్వడం.. .

శ్రీ పి. రాజగోపాలనాయుడు —మా గ్రామంలో 30 రూపాయలు యిచ్చినారండి ఎకరానికి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి:—ఎరువులకు subsidy ఇవ్వలేదు అధ్యక్షా, మరి ఇంక దేనికి ఇచ్చారో తెలియదు. కాని ఎరువులకు మాత్రం subsidy ఇవ్వలేదు. మరి వాటికి ఇచ్చినటువంటి concession ఏమిటంటె ఆ factory కి చెరుకును యివ్వడం, మరి వాళ్లు వడ్డీ లేకుండా వాళ్లకు అప్పులు ఇచ్చి పంటకాలంలో వాళ్లు ఇచ్చినటువంటి అప్పులు వసూలు చేసుకొనేటటువంటి పద్ధతిలో ఇచ్చినారు. ఎందుకంటె అక్కడ చెరుకు ఉత్పత్తి చేయాలనేటటువంటిది ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది Factory zones లో ఎక్కడైతె రైతు ఉత్పత్తి చేసినటువంటి cane తప్పనిసరిగా తీసుకొనేటటువంటి విధానం ఉన్నదో అక్కడ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నది. కాని, మిగతా వాళ్ళంతా ఏమి చేస్తున్నారు అంటె, ఎప్పుడు ధర పెరుగుతుందో అప్పుడు అందరు చెరుకు వేయడం, మరల ధర తగ్గిపోయిందంటె మానుకోవడం అనేటటువంటి విధంగా రైతులు కూడా కొంతవరకు ఈ market intelligence అంతా కూడా ఆలోచనచేసి చేస్తున్నారు. మరి ఇతర దేశాలకు export చేయవలెనని అంటున్నారు. అధ్యక్ష, Director of Marketing అనేక ప్రభుత్వాలతో అక్కడ ఉండేటటువంటి Co-operative Societies తో ఉత్త

ప్రత్యుత్తరాలు జరుపుతున్నారు. మరి ఇతర దేశాలు తప్పనిసరిగా తీసుకోవాలని మనము నిర్బధించే దానికి వీలుండదు. Ceylon ప్రభుత్వంతో, ఆ Marketing Society తో, Managing Director తో సంప్రతింపులు చేస్తున్నారు, ఇంకా నిర్ణయానికి రాలేదు. అందువల్ల ప్రభుత్వము చేయవలసిన కృషి అంతా చేస్తున్నది. మరి అతనికి ప్రభుత్వము ఏ విధంగాను రక్షణ ఇవ్వలేదంటె, మరి ఈనాడు రూ 63-60 పైసలు ఒక టన్ను చెరుకు ఉత్పత్తి చేసినదానిని ఈ ధర ఇవ్వాలి, మరల అతనికి వచ్చినదాంట్లో bonus ఇవ్వాలి, ఇవన్నీ ప్రభుత్వము రైతుకు ఈ చట్టములోనే రక్షణ కల్పించేదానికి, ముఖ్యంగా చెరుకు ఉత్పత్తిదారులకు రక్షణ కల్పించేదానికి చేసినాము ఆ విషయంలో ప్రభుత్వము తగుశ్రద్ధ తీసుకొంటుంది. అంతేగాక, ఈ export విషయంకూడా ఈ సంవత్సరం చూస్తే, మన రాష్ట్రం నుంచి ఇతర రాష్ట్రాలకు చాలా హెచ్చుగా పోయింది. గత సంవత్సరం నుంచి ఇప్పుడు ఇంతవరకు, జులై మాసము వరకు, 20 వేలు టన్నులు ఆ విధంగా ఇతర రాష్ట్రాలకు export అయినట్లు తెలుస్తున్నది ఈ మధ్యనే కొంత కొంత ధరలు పెరిగే అవకాశముకూడా కనిపిస్తున్నది, మనము ఆ demand ను బట్టి పైరు చేస్తే, ఎప్పుడు కూడా ఒక స్థాయిలో ఆ ధర నిలిచేదానికి అవకాశం ఉంటుంది. ప్రభుత్వము చేసేటటువంటి దృష్టితో మరి రైతులు కూడా సహకరించి ధర వచ్చినప్పుడు హెచ్చుగా వేయడం, మరల ధర తగ్గినప్పుడు అందరు మానుకోవడం అనేటటువంటి దానితో రైతుమాత్రం లాభపడట అనే విషయం గౌరవసభ్యుల దృష్టికి తెస్తున్నాను. ప్రభుత్వము చేయవలసినటువంటి కృషి అంతాదీంట్లో చేస్తున్నామని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. విశ్వేశ్వరరావు :—అధ్యక్షా ఒకటే ఒక point వారు ఇచ్చిన statement లో వ్యాపారస్తులు దగ్గర ఎంత ఉన్నది ఒక లెక్క చూసారేమో అని అనుకొన్నాను. రైతులు దగ్గర ఎంత ఉన్నది, ఈ నాడు వ్యాపారస్తులు దగ్గర ఎంత ఉన్నది అనేటటువంటి వివరాలు ఏమైనా చెప్పుతారేమోనని ఆశించినాను కాని వారు చెప్పింది అంతా వ్యాపారస్థుల దగ్గర చేరిపోయింది, ఈ వేళ ధర పెరగడంగాని, ధర కాపాడడం గాని అదంతా వ్యాపారస్థులకు సంబంధించింది అవుతుందేగాని, రైతుల పేరుతో వ్యాపారస్థులకు లాభాలు పంచి పెట్ట డానికి తగు విధంగా ప్రభుత్వం ఆలోచిస్తుందా అనేది నేను అడుగుతున్నాను.

శ్రీ ఎం. బాగారెడ్డి (జహిరాబాద్) :—ఇప్పుడు మంత్రిగారు మన రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రాలకు బెల్లం పంపబడిందని చెప్పి ఉన్నారు. మన రాష్ట్రం నుంచి వేరే రాష్ట్రాలకు కూడా పోయేదానికి అవకాశం ఉన్నదా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి :—వారు చెప్పినటువంటి విషయం నేను చెప్పాను. ప్రయత్నం చేస్తున్నాము. మరి, మనము నిర్బంధము చేయలేము. ఇతర దేశాలతో export కు ప్రయత్నం చేస్తున్నాము, మరి ఇతర రాష్ట్రాలలో prices పడిపోయినాయంటె, ఇక్కడ ఉండేటటువంటి prices ఇతర రాష్ట్రాలలోని prices పైన ఆధారపడి ఉంటుంది. ఇతర రాష్ట్రాలలో ఎక్కువగా వారు ఉత్పత్తి చేసుకోవడం వల్ల అక్కడ price slump వచ్చింది. దానివలన, మన

బెల్లానికి కూడా ధర తగ్గుతుందనే విషయం తెలిసిందే. మరి వ్యాపారస్థుల చేతులలో పోయిందన్నారు. మరి ఇదంతా ఈ నాడు జరుగుతున్నది ఆ విధంగా. మరి ముందుకు విపరీతంగా produce చేసి దానిని ఎవరూ నిలుపుకోలేనటు వంటి పరిస్థితులలో వ్యాపారస్థులు తప్పక కొంటారు, కాని ఈ సంవత్సరం కాని వారు కూడా లాభము సంపాదించినట్లు ఏమీ లేదు, ధరలు ఒకటే స్థాయిలో ఇంచుమించు ఉన్నాయి. ఇప్పుడు మాత్రం ఏవో 2,3 రూపాయల జాస్తి అయినట్లు లెక్కల వల్ల తేలింది, అధ్యక్షా.

## *Re* · DELAY IN PAYMENT OF SCHOLARSHIPS IN CHITTOOR DISTRICT

*Sri T. Balakrishna(Satyavedu)* —Mr Speaker, Sir I rise to draw the attention of the hon. Minister for Social Welfare regarding the abnormal delay in paying the amounts to the students studying outside the State There are two students, Sir one is Miss Mercy Jayamani and the other is Kalyanasundaram. Both of them are studying in the Madras State They were sanctioned scholarships in March 1965 for the academic year 1964-65 That ought to have been paid in March itself But unfortunately, the payment was delayed till 27th July 1965, according to a letter received by me from the parents of the students These scholarhips are given to students who are very poor and who are backward, to meet their hostel expenses and also to pay school fees etc Because of this kind of abnormal delay in disbursing the amount, much hardship has been caused to the students as well as to the parents Therefore I request that this kind of delay should be avoided in such cases These are two cases that have come to my notice : there may be similar instances also One candidate from Bangalore–he is also from Andhra-wrote to me a letter saying that his Scholarhip amount was not paid till to this date. That is the difficulty that the harijans and other backward community students are experiencing in getting this amount promptly. I, therefore, request that the Minister should see that the scholarhips amounts a be-paid promtly, in time and without delay.

*The Minister for Social Welfare (Smt. T. N. Sadalakshmi)* —Sir, The Director, Social Welfare, fixed the dates for receipt of renewal and fresh applications as 5th August 1964 and 15th October 1964 respectively As the proposals received by 15th August 1964 were not in the prescribed form, the District Social Welfare Officer, Chittoor, returned them to the Heads of Institutions requesting them to submit renewals by 20th November 1964 Defective fresh applications were returned in the month of December 1964 and January 1965 after scrutiny About 40 per cent of the applications were found to be defective, hence, they were returned to the Heads of Institutions for rectification of defects, which were received back in the month of January 1965. The matter was placed before the Special Standing Committee meeting held on 10th February 1965 for sanctioning, and the Committee empowered the Collector to sanction the scholarhips. The Zilla Parishad Chairman ordered that the sanction of the scholarhips might be postponed till 17th March 1965 for formulatng the principles for

sanction of fresh scholarshis. Fresh Scholarship applications were sanctioned by the Collector and the Standing Committee by 25th March1965 and 23rd April 1965. The proceedings sanctioning the applications, i. e, correct and defective which were later got rectified, were issued on 20th March 1965 and 23d April 1965 Fresh applications were not taken up earlier by the District Social Welfare Officer as the renewal proposals could not be completed Accordig to the instructions of the Director, fresh applications had to be taken up only when the renewals were sanctioned It will thus be seen that the delay in the sanction off scholarhips was mostly due to the receipt of defective applications which resulted in protracted correspondence and the sanctioning of scholarhips was kept in abeynace pending snction of the renwals.

The details of the two candidaes referred to by the hon Member are as follows · The application of Mercy Jayamani, X Class, Manoharan Girls' High School, Royapeth, Madras, was received on 11th January 1965 and it was sanctioned in April 1965. The sanction order was issued in April 1965 to the Head Mistress of the institution requesting her to send a bill to the District Social Welfare Officer, Chittoor, for payment, which was received on 14th May 1965. Sanctioned amount was arranged through bank draft on 26th July 1965. The acquittance of the candidate has not been received in this case. Appliation of D. John Edwin Kalyanasundaram, X Class, Gowdyal High School, Tiruvallue, was received on 20th Dcember 1964 and sanctioned in March 1962 Sanction orders were i sued in April 1965 to the need master of the institution with a request to send the bill for payment. The Head Master has sent the bill to the District Social Welfare Officer in May 1965 who had made the payment through Bank Draft on 26th July 1965.Acquittance in this case was received from the Head Master on 3rd August 1965.

In this connection, I would like to clarify that the District Social Officer, Chittoor was on leave from 4th June 1965 to 27th June 1965 and the Planning Superintendent and the Reclamation Officer were placed in addditional charge, but they were not authorised to draw cheques. Thus, there was delay due to procedural defects.

## POINT OF INFORMATION

### re : STRIKE BY THE STUDENTS OF OSMANIA UNIVERSITY

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు :—అధ్యక్షా, ఇప్పుడు చీఫ్ మినిస్టరు గారుంటే చాలబాగుండేది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వారువచ్చిన తరువాతనే చెప్పండి. వారు రిప్లయి యివ్వాలంటే వారుండాలిగదా ?

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు –వారు వస్తారోలేదో తెలియదు. ఇది చాల అర్జంట్ అండ్ సీరియస్‌గా డెవలప్ అయినది. యూనివర్శిటీ కేంపస్‌లో స్టూడెంట్సు అంతా కాలేజీలకు వెళ్లుతుంటే పోలీసులు 144 సెక్షన్ ప్రయోగించి అటకాయించి నానా భీభత్సమయిన వాతావరణం కలుగజేశారు. అక్కడున్న

వారంతా 144 సెక్షన్ ధిక్కరించారని లాఠీచార్జిచేయడానికి పూనుకున్నారని కాలేజికి ఆ కేంపస్‌లోనుంచే పోవాలి. కాలేజికి పోతుంటే వారందరిని విపరీతంగా కొట్టడానికి పూనుకున్నారు. ఆ స్టూడెంట్సు ఇటూ అటూ అనేక చోట్లకు పరుగెత్తడం ప్రారంభించారు వారు వెళ్ళిపోతున్నారుకాబట్టి లా అండ్ ఆర్డరుకు ఏవిధంగా నూ భంగం కలగదని ఊరుకున్నా సరిపోయేది హాస్టల్సులో పోయి కూర్చుందామని పోతూంటే యీ లోపల టియర్ గాస్ ఉపయోగించడం జరిగింది. పోలీసులు హాస్టల్సు ప్రెమిసిస్‌లోకివచ్చి టియర్ గాస్ ప్రయోగించారని రిపోర్ట్సు ఉన్నవి. నిన్నసాయంత్రం నేను గిరిప్రసాద్‌గారు వెళ్ళి దెబ్బలు తిన్న వారిని కలుసుకొనివచ్చాము. వారు చెప్పినది చూస్తే పోలీసులు అనవసరంగా చాల ఘోరమైన పరిస్థితులు తెచ్చిపెట్టారని బోధపడుతుంది. లాఠీచార్జి చేసినప్పుడు స్టూడెంట్సు పరుగెత్తుకుపోయారు వారిమీద రాళ్లు తీసుకు ఎందుకు కొట్టాలి? మరి స్టూడెంట్సు రాళ్లు వేశారనీ అంటున్నారు. ఇదేమైనా పాకిస్తాన్‌మీదగాని, చైనావారిమీదగాని యుద్ధంచేస్తున్నామని పోలీసులు అనుకుంటున్నారేమో నాకు తెలియదుగాని—వారు రాళ్లువేశారు, మళ్లీ మేము రాళ్లు వేశామని పోలీసువారిచ్చిన రిపోర్టులో ఉన్నది. స్టూడెంట్సుపోయి హాస్టల్సులో రూమ్సులో తలుపులువేసుకుని కూర్చున్నారని పోలీసులు చెప్పినదానిలోనే ఉన్నది. కాని అక్కడకు పోలీసులు వెళ్ళి—'బి'హాస్టలు—అక్కడ చీఫ్ వార్డెన్, ఇంకొకవార్డెన్ ఉంటే పోలీసులు పోవడానికి వీలులేదని చెప్పినప్పటికీ ఆ వార్డెన్‌ను ఇన్‌సల్ట్‌చేయడమేగాక నాలుగుదెబ్బలు వీపువగిలేట్లు కొట్టడం జరిగింది, నెత్తురు కూడ వచ్చిందని చెప్పారు. చీఫ్ వార్డెన్‌ను మెడపట్టి గెంటి నలుగురు అవతలకు బలవంతాన లాక్కుపోయి అవతల పారేశారన్నారు అది యీ రిపోర్టులో కూడ కనబడుతోంది నిన్న వార్డెన్‌ను వీపువగులగొట్టారనేది ఋజువవుతోంది. అసలు పోలీసులను కేంపస్‌లోనికి రమ్మనమని యూనివర్శిటీస్ అథారిటీస్ కోరారా? లేనిచో యూనివర్శిటీ అథారిటీస్ పర్మిషన్ లేకుండ వారిని అడగనిదే పోలీసులు అక్కడ ఎందుకు ప్రవేశించారు? హాస్టల్ లోపలకు పరుగెత్తుకుపోయి కొట్టాల్సిన అవసరం ఉన్నదా? రాళ్లువేశారుగనుక అరెస్టుచేయడానికి పోతున్నామని చెప్పారు పన్నెండు, ఒంటిగంట టైము అవుతుంది, స్టూడెంట్సు హాస్టల్సులోకిపోయి రూమ్సులో కూర్చుంటే తుపాకీ బాయనెట్స్‌పెట్టి తలుపులు బద్దలుకొట్టారు. వాటితో పొడుస్తామంటే స్టూడెంట్సు వెనక్కు వెనక్కుపోయి క్రిందకు దూకితే కాళ్లు ఫ్రాక్చర్సు అయి ముగ్గురు హాస్పిటల్‌లో అడ్మిట్ అయినారు. 100 మందికి పైగా స్టూడెంట్సును విపరీతంగా కొట్టారు చేతులు వాచిపోయినవి, కాళ్లు, తొడల మీద యిష్టమువచ్చినట్లు కొట్టారు యుద్ధంచేసినట్లుగా కనబడుతోంది. సుల్తానా బజారులో, ఆబిడ్స్‌లో గలాభా జరిగింది అనవసరంగా ప్రాపర్టీ విధ్వంసం అయినందుకు బాధకలుగుతోంది. కాని కేంపస్‌లో కాలేజీలకుపోయే వారిమీద 144 సెక్షన్ ఎందుకు? అక్కడున్న యూనివర్శిటీ అథారిటీస్‌ను

కోరకుండ, మీరుపోవడానికి వీలులేదు మేము చూసుకుంటాము అని చెప్పినా, నీవు అసమర్థుడవని అక్కడఉన్న డి యస్.పి. బాధ్యతారహితంగా ప్రవర్తించాడు. అతనిమీద వెంటనే చర్యతీసుకోవలసిన అవసరం ఉన్నది ఈ రోజున చూస్తే స్టూడెంట్సులో చాల భీభత్సమైన వాతావరణం ఉన్నది కాలేజీలలో అన్ని తలుపులు తాళాలువేశారు. తీయడానికి భయం. పత్రికలలో వచ్చింది. పోలీసు విత్‌డ్రా అయితేగాని ఏమీ చేయలేము అనేది కనబడుతోంది. ఇది ప్రభుత్వానికి తీవ్రమైన సమస్య, విద్యార్థులు ఖచ్చితంగా చెబుతున్నారు మా ప్రాపర్టీని మేము పాడుచేసుకోవాలని లేదు, ప్రాపర్టీని ఎవరు ముట్టుకోవద్దని స్టూడెంట్సు చెబుతున్నారు, ప్రాపర్టీభయంలేదు. ప్రాణాలకు హానిజరిగే పరిస్థితి లేదు, పోలీసులు యీ రకమైన పరిస్థితులు కక్షలచేత అనవసరమైన, తెలివి తక్కువచేత, పొగరుమోతుతనంచేత పోలీసులుచేశారు నిన్న జరిగినఘటనలలో విద్యార్థులతప్పు లేదు. వార్డెన్ అక్కడకు వచ్చి నీవు లోపలకు పోవడానికి వీలులేదంటే ఎవరైనప్పటికీ పర్మిషన్ లేకుండపోయే హక్కు ఉన్నదా? బాధ్యత కలిగిన పోలీసు ఉద్యోగి అయితే పర్మిషన్ తీసుకపోవాలి. అక్కడకు దగ్గరగానే చెన్నారెడ్డిగారి ఇల్లుకూడాఉన్నది. వారినైనా కంటాక్టు చేయాలనే జ్ఞానం ఉండి. ప్రవర్తించిందా పోలీసు? ఎవరినీ కంటాక్ట్ చేయలేదు. ఇష్టం వచ్చినట్లు లాటీలు తుపాకులు తీసుకొని కొట్టడానికిపోయారు ఒక అమెరికన్ స్టూడెంటును కొట్టారట. అతను నేను అమెరికన్ స్టూడెంటును అనిచెప్పుకొన్నా వినకుండా బాదేశారట. ఇంకొక స్టూడెంటు — మా అమ్మకు నేను ఒక్కడినే కొడుకును, మావాళ్ళు గాబరాపడతారు అని చెప్పుతున్నా అతనిని పట్టుకొని పోవడానికి పూనుకున్నారు ఆ విధంగా రూమ్సులో ఉన్నవారిని ఎందుకు కొట్టాలి? పోలీసులయొక్క ఇటువంటి దుశ్చర్యలు, తెలవితక్కువ చర్యలు ప్రభుత్వం బలపరచాల్సిన అవసరంలేదు అక్కడి పోలీసు ఒక్కపురుగుకూడ లేకుండ చేయాలి. లేకపోతే స్టూడెంట్సులో శాంతివాతావరణం ఏర్పడదు. సమ్మెలు జరుగుతున్నవంటే పరిష్కారంచేయుటకు యిదేనామార్గం అక్కడ నేఉన్న చెన్నారెడ్డిగారు ఏమయినారు? నేను పరిష్కారంచేస్తాను, కూర్చోండి అని పరిష్కారంచేయలేకపోయారా? ఆ బాధ్యత పోలీసులకు ఎందుకు వదిలి పెట్టాల్సివచ్చింది వారికి చాల simple issue — ఒకసంవత్సరం detain అనేది లేకుండచేయాలన్నారు. వారిని కూర్చోపెట్టి చర్చించి పరిష్కారంచేయడం లేకుండ పోలీసులువెళ్ళి లాఠీచార్జిచేసి హాస్టల్సు రూమ్సులో ప్రవేశించి కొట్టి, టియర్‌గాస్ ఉపయోగించి చేయడమా? అందుకు పోలీసులుచెప్పిన కారణాలు ఏమీ సవ్యంగాలేవు. మీద్వారా ప్రభుత్వదృష్టికి తెచ్చేది — అక్కడ బాధ్యతగల ఉద్యోగస్థులున్నారు, అక్కడ వార్డెన్‌ను D S P. దగ్గరఉండి కొట్టించాడని తెలుస్తోంది. అంతకంటె యూనివర్శిటీ అథారిటీస్‌ను అగౌరవపరచే పరిస్థితులు ఎక్కడఉండవు. వెంటనే ప్రభుత్వం జోక్యంకలుగజేసుకొని ఆ ఉద్యోగిమీద తప్పక చర్యతీసుకొని పోలీసులను withdraw చేసి సమ్మె పరిష్కారంచేయడానికి, బాధ్యతగల స్థానాల్లో ఉన్నవారు తమబాధ్యతను నెరవేర్చాలని కోరుతున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — అధ్యక్షా, చాలా విషాదకరమైన విషయము. అటువుంటిది ఏదో కొంత జరిగింది. దానిని గురించి ఎక్కువ వివరాలు తెలియవు. వారియొక్క కోరికలు మనం బలపరచినా వారు చేసినది తొందరపాటు పని అయిఉండవచ్చును. కుర్రవాళ్లు చేసిన పని తొందరపాటు పని కావచ్చును. మన పిల్లవాడు చేస్తే పొరపాటు అనుకొంటాము, లేకపోతే తిడతాము, వాటిని సరుకొంటాము. ప్రభుత్వ అధికారులు వెండలిజమ్ సాకుగా తీసుకొని యూనివర్శిటీలోకి వెళ్ళదలచుకొన్నప్పుడు యూనివర్శిటీవాళ్ళకు చెప్పి "ఇవాళ ఇదంతా గొడవగా ఉంది కనుక, కాలేజెస్ క్లోజ్ చేస్తే బాగుంటుంది" అని చెప్పినట్లయితే అసలు స్టూడెంట్సు బయటకు రావటానికి వీల్లేకుండా ఎక్కడి వారు అక్కడ కూర్చొనేవారు. కాని, కాలేజిలు తెరిచిఉన్నాయిగనుక, స్టూడెంట్సు వచ్చి తీరవలసిన అవకాశం క్రియేట్ చేశారు. ఇవతల పోలీసు వచ్చింది. స్టూడెంట్సు కాలేజిలోకి వెడతామంటే వెళ్ళనివ్వలేదు, బయటకూ వెళ్ళనివ్వలేదు, హాస్టల్ కు వెళ్ళుచున్నారు హాస్టల్ కు వెడుతుంటే వెంటబడి కొట్టారు. లోపలికి వెళ్ళి కొట్టారు అసలు పోలీసులు ఆ ప్రాంతానికి వెళ్ళటానికిముందు వార్డెన్ ను ప్రిన్సిపాల్ ను అడిగి వెడతారు అటువంటి పద్ధతులు జనరల్ గా కాలేజీలలో ఉన్నవి. ఇదివరకు జాతీయ ఉద్యమాలలో కాలేజి లోపల పోలీసు లాఠీచార్జి చేయాలంటే ముందు ప్రిన్సిపాల్ దగ్గరకువెళ్ళి "మీరు స్టూడెంట్సును జాగ్రత్తగా చూడండి, లేకపోతే మేము చూడవలసి వస్తుంది" అంటే ఆయన "నాకు తెలియదు నాయొక్క అవుట్ ఆఫ్ కంట్రోల్ గా పరిస్థితి ఉంది" అన్నప్పుడు పోలీసులు లోపలకు రావటం జరుగుతుంది. ఇక్కడ అదేమీ చెప్పలేదు అక్కడ వార్డెన్ ఉన్నారు. బయటి స్టూడెంట్సు సంగతి అట్లా ఉంచండి హాస్టల్సులో ఉన్న స్టూడెంట్సు వాళ్ళ రూమ్సులోకి తప్పితే ఇంకోచోటికి వెళ్ళటానికి వీలులేదుకదా. వారు లోపలికి వెడుతుంటే ఒక్కొక్కరి వెంట వెళ్ళి గదులు పగులగొట్టి, లోపలవారిని తన్ని, వార్డెన్ ను కూడ తన్నారు. వాళ్ళూ రాళ్లు వేశారు, వీళ్లూ రాళ్లువేశారని పత్రికలలో పడింది. ఇదెక్కడి రాజ్యం? కుర్రవాళ్లు రాళ్ళు వేశారంటూరా? తప్పని ఖండిస్తాము. కాని కుర్రవాళ్ళు రాళ్ళు వేశారని పోలీసులుకూడ రాళ్ళువేస్తే, ఇక ఏమవుతుంది? టియర్ గ్యాస్ వాడారు ఎక్కడ వాడారు? బజారులో వాడలేదు; ఒక మాబ్ లో వాడలేదు. లోపలికివెళ్ళి గదులలో టియర్ గ్యాస్ వాడిన పరిస్థితి ఉంది. ఇది చాలా విషాదకరమైన విషయము ఇతరులు చేశారని అనటానికి వీలులేదు కొందరు స్టూడెంట్సు చేశారు. వారు అపోజిషన్ గ్రూపుకు చెందిన వారు కాదు. వారు ఏ గ్రూపుకు చెందినావారరే—వారు వారిమనుష్యులని, వీరి మనుష్యులని పొలిటికల్ ఎట్రిబ్యూషన్ చేయటం నా ఉద్దేశ్యంకాదు. కాని, యీ స్టూడెంట్సుకు మనం రక్షణ ఇచ్చి, ఆ దెబ్బలు తగిలినవారి విషయం ఆలోచించి, పోలీసును బయటకు పంపించి వైస్ ఛాన్సలర్ అందరు కూర్చుని ఒకపద్ధతి ఆలోచించాలి. కేంపస్ అంటే ఒక పవిత్రమైన ఎట్ మాస్ఫియర్ కావాలి. ఇవాళ ఉన్నటువంటి సోషల్ ఎలిమెంట్సు, మనయొక్క ఆలోచనలు వారిలో కూడ వస్తున్నాయి మనం చేస్తున్న ప్రొటెస్ట్సు వాళ్లు చేస్తున్నారు. ఈ సోషల్

ఇంటర్ లింక్ లో వచ్చిన చిక్కులలో మనం దానిని పీస్ ఫుల్ గా చేయాలి మేము ఎప్పుడూ పోలీసు లాఠీచార్జి లేకుండా పరిపాలన చేస్తున్నామన్న ఖ్యాతి తీసుకువచ్చామని ఇదివరకు మంత్రిగారు చెప్పారు. కాని ఇప్పుడు లాఠీచార్జి జరపటం దురదృష్టం. అవసరమైతే జుడిషియరీ ఎంక్వయిరీ చేయించండి మొట్టమొదట స్టూడెంట్సు ఫ్రీగా కాలేజీలకు వెళ్లేటట్లు చేయండి లేదంటారా, సెలవు డిక్లేర్ చేసి వాళ్ళను ఇండ్లకు వెళ్ళమనండి. పోలీసు, ప్రభుత్వం, ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ఎట్ మాస్ ఫియర్ బాగా ఉన్నదని అనుకొన్నప్పుడు— వారు వస్తారు అంతేగాని, విద్యార్థులను గదులలో పెట్టి కొట్టటం చాలా ప్రమాదకరమైన విషయమని, దీనిని ఆలోచించమని, దీనిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరుతున్నారు

శ్రీ పి. రాజగోపాలనాయుడు — అధ్యక్షా, ఈ సమ్మె ఇలాగే జరగటం విచారకరం ఈ సమ్మె త్వరగా అంతమయ్యేటట్లుగా కృషిచేయాలి ఇక్కడ అసెంబ్లీ జరుగుతూఉండి, మంత్రులు అంతా ఇక్కడ ఉండి, ఆ సమస్యను పరిష్కారం చేయకపోతే కష్టంగా ఉంటుంది 42 వ సంవత్సరం నాకు గుర్తుకు వస్తున్నది. అనంతపురంలో మేమంతా సమ్మెచేసినపుడు ఇలాగే పోలీసువారు లోపలకు పరుగెత్తుకువచ్చి హాస్టల్స్ లో ఉన్నవారిని కొట్టటం జరిగింది. అక్కడ బ్రిటిష్ సామ్రాజ్యం క్రింద సి డి ఎస్ చెట్టిగారు కాలేజి ప్రిన్సిపాల్ గా ఉండి ఆ కాలేజి కేంపస్ లోనికి పోలీసువారు ఎంటర్ కావటమును ఆయన వ్యతిరేకించారు దానిమీద ప్రభుత్వానికి కాలేజి అధారిటీకి జగడం జరిగింది ఇవాళ వైస్ ఛాన్సలర్ అనుమతిలేకుండా, ప్రిన్సిపాల్ అనుమతిలేకుండా పోలీసులు యూనివర్సిటీ కేంపస్ లోకి పోయారంటే విచిత్రంగా ఉంది హాస్టల్ వార్డెన్ ను కొట్టారన్నది విచిత్రంగా ఉంది. పోలీసువారికి స్టూడెంట్, వార్డెన్ అన్న విచక్షణ తెలియకుండా కొట్టడం అన్నది హాస్టల్ లో ఉన్నవారిని కొట్టటమన్నది చాలా తప్పు. పిల్లవాళ్ళు పేరుతో గుండాలు ఏదైనా ఎక్సెస్ చేస్తే పరిస్థితి ఏవిధంగా పోతుందన్నది గుర్తించి వెనువెంటనే ఆ సమస్య పరిష్కారం చేయటానికి పెద్దలు పూనుకోవాలి లేకపోతే, యీ సమ్మెను ఇలాగే కంటిన్యూ చేసేటట్లు చేస్తే, ఎలాంటి బీభత్స పరిస్థితులకు అది దారితీస్తుందో తెలియకుండా ఉన్నది మొన్న సుల్తాన్ బజార్ లో ఏదో జరిగిందని చెబుతున్నారు అక్కడ ఉన్నవారిని, ప్రక్కన నిలబడినవారిని కూడ పోలీసులు కొట్టారని వదంతిగా ఉన్నది. ఆ విధంగా ఇన్ డిస్ క్రిమినేట్ గా పోలీసు పోయి కొట్టే పద్ధతిని నివారించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

*Sri K. Brahmananda Reddy* :—Is there any motion before the House ?

*Mr. Deputy Speaker.*—The Speaker has allowed this reference much earlier than my coming here.

*Sri Tenneti Viswanatham* —I want to submit, Sir, a few sentences.

*Mr. Deputy Speaker* :—Does the hon. Member want to express his views on this ?

*Sri Tenneti Viswanatham* —Yes Let me be very clear I am against violence perpetrated by anybody, whether it is by citizens or the students or by the Police But in the case of the Police or even in the case of a citizen there is a sphere in which they can use it, in self-defence, but beyond that violence must be condemned from whatever quarter it may come. I do not know how the situation was handled on the first day, but I do not understand why the students were not prevented or the hooligans were not prevented from taking law into their own hands on the first day It would appear the authorities had previous information, but they did not take proper action. Apparently they were a little complacent.

The specific point which Sri Pillalamarri Venkateswarlu has raised and about which I am also anxious is as to what happened in the hostels In the hostels, it would appear from this newspaper, the police entered the hostels The Warden, it appears, lodged a complaint also with the Inspector General of Police. I am anxious that the Chief Minister should tell the police people that they should not enter the hostels without the permission of the Wardens. I remember an incident long long ago 55 years ago when I was in the Hostel, when the police came to the Victoria Hostel in Madras, the Warden said "This is my hostel, you cannot go in without my permission, if you want somebody give me the names and I shall see." The hostels are like castles for the students If any mischief was done on the road, it was upto the police to handle the mischief-makers, whether they are students or not That is immaterial I am not defending the pelting of stones or breaking up of windows in Abid Road which has nothing to do with the problem facing the students, but I am concerned with the conduct of the police in entering the hostels All that is said here that there was the order under Section 144. The order under Section 144 must be to maintain law and order and not to prevent the students from entering into the colleges. The colleges were open, the students wanted to enter the colleges and that was all that had happened When the college doors were closed they naturally squatted in open space in front of the Arts College or somewhere There was no occasion for the Police then either to chase them from the Arts College to the Science College or from hostel to hostel and also to enter the hostels. This won't be considered as self-defence either because it cannot be said that as the police were not able to manage the situation they had to resort to lathi-charge. To enter the rooms in the hostel is most unpardonable I want to draw the Chief Minister's attention to this particular point and would ask him not to confuse this point with other happenings. The students have a good case in my opinion In some Universities there is no detention and this University could have also considered it. I do not know why when the other Universities are giving up this conservative system this University should not, but I do not want to go into that. I am only drawing the attention of the House and the Chief Minister to what happened yesterday. There should be no provocation to enter into the rooms of the hostels and beat up the students or the wardens. This is going too far. I certainly want the Police to maintain law and order and I certainly want the Chief Minister to give as much discretion to the Police as necessary to maintain law and order and take

preventive action. But to enter the hostels is not right and this won't help the maintenance of law and order in any way. If what the Police did succeeded in creating a calm atmosphere I could understand What they did would never add to the peace of this Province and after all the students are those to whom we look to for the future It is all meant for the next and succeeding generations and the care with which they should be handled should be the special care of the Chief Minister. I want to emphasise that the Police had no business to entert the hostel or to beat up the warden and to chase away the students

*Mr Deputy Speaker* :—Does the hon Chief Minister want to say any thing now ? If he wants he may take some time and give the statement later on.

*Sri K Brahmananda Reddy* :—No, Sir, I am not going to say much now Unfortunately, a situation has arisen, Sir Of course, in academic matters, generally, Universities are the guardians of the welfare of the students I am at the moment without sufficient information I am trying to go into the incidence or details of the incidence. I require notice for that. But, I entirely agree with Sri Viswanatham Garu that violance in any form should be eschewed

Here, Sir, a particular situation arose where the police is criticised from both sides. One side attributes excesses; the other side says there was to much of complascency on the party of the police for not tackling the situation effectively I request the hon. Members of the House, who are the representatives of the people, who are very much interested in the welfare of the students, who are also very much interested in the proper functioning of universities, who are also interested in the proper maintenance of law and order and peace in the State not to allow themselves to prevail upon or do some thing which may inflame the situation.

Just now as hon. Member Sri Pillalamarri Venkateswarlu was speaking, half-a-dozen students were speaking to me It should be our attempt, Sir, to ease the situation and try to see that peace prevails. I am at that now, Sir, and I therefore request the House in particular not to take up any cause either side but try to see if they can restore peace and tranquillity and also enable the students to function and also incidentally enable the Universities also to feel that they are more interested than others in the welfare of the students.

**re : RELEASE OF SHRI P. SUNDARAYYA, M.L.A.**

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — Call attention సందర్భంలో ముఖ్యమంత్రిగారు సుందరయ్యగారి release సంగతి 6 రోజులలో ఏదో చెప్తాము అన్నారు. అది ఏదైన final decision వచ్చిందా ? Treatment విషయంగాని release విషయంగానిదానికోసం wait చేస్తున్నాము వారు చెప్పిన మాట నేనుమళ్ళీ repeat చేస్తున్నాను.